Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 184 విశాఖపట్నం, 03 మే 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి నేడు శంకుస్థాపన






విజయనగరం, (విశాఖ సమాచారమ్): విజయనగరం జిల్లా చరిత్రలో నేడు మరుపురాని రోజు. జిల్లాను ప్రగతిపథాన పరుగులుపెట్టించే అత్యంత ప్రతిష్టాత్మకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి బుధవారం ఉదయం శంకుస్థాపన చేస్తారు. అలాగే తారకరామ తీర్థసాగర్ జలాశయ ప్రాజెక్టు పెండింగ్ పనులకు, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు. వీటికి సంభందించి భోగాపురం సమీపంలోని సవరవల్లివద్ద శిలా ఫలకాల ఆవిష్కరణ అనంతరం, అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సిఎం ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త తలశిల రఘురామ్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్ర శేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు సిఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా ఎస్పి దీపిక ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

**రాష్ట్రానికే తలమానికం అంతర్జాతీయ విమానాశ్రయం**

భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని జి.ఎం.ఆర్. గ్రూప్ 2,203 ఎకరాల్లో నిర్మించనుంది. ఇందులో రూ.4,592 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టు తొలిదశ నిర్మాణాన్ని ఆ సంస్థ చేపట్టనుంది. పనులు ప్రారంభించిన నాటి నుంచి గరిష్టంగా మూడేళ్ల వ్యవధిలో నిర్మాణాన్ని పూర్తిచేసి ఎయిర్‌పోర్టు కార్యకలాపాలను ఆ సంస్థ ప్రారంభిస్తుంది. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య విధానం (పిపిపి)లో జి.ఎం.ఆర్.విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ దీనిని నిర్మిస్తోంది. తొలిదశలో ఏటా 60 లక్షల మంది(ఆరు మిలియన్ల) ప్రయాణీకులు ఈ ఎయిర్‌పోర్టు ద్వారా ప్రయాణాలు సాగించేలా డిజైన్ చేశారు. ఆ తర్వాతి దశల్లో ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా ప్రతి ఏటా 4 కోట్ల(40 మిలియన్ల) ప్రయాణీకులు రాకపోకలు సాగించేందుకు వీలుగా ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తారు. ఎయిర్‌పోర్టు లో ఎంతో కీలకమైన రన్‌వే 3.8 కిలోమీటర్ల పొడవుతో ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 5 వేల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించనున్న దేశీయ, అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ఈ ఎయిర్‌పోర్టుకు అదనపు బలంగా చెప్పవచ్చు. ఈ కార్గో టెర్మినల్ ద్వారా మన రాష్ట్రంతోపాటు సరిహద్దున వున్న రాష్ట్రాల నుంచి వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఎగుమతులు, దిగుమతుల ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విమానాశ్రయం పూర్తయితే ప్రత్యక్షంగా లక్ష మందికి, పరోక్షంగా 5 లక్షలమందికి ఉపాధి లభిస్తుందని అంచనా.

**వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు ఊతమిచ్చే తారకరామ ప్రాజెక్టు**

జిల్లాలో వ్యవసాయాన్ని వృద్ధి చేయడమే కాకుండా, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుంది తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు. సుమారు 24,710 ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు పెండింగ్ పనులను రూ.194.40 కోట్లతో పూర్తి చేసేందుకు, ముఖ్యమంత్రి నేడు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కొత్తగా 16,538 ఎకరాలకు సాగునీరు, 8,172 ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుంది. ప్రాజెక్టు ద్వారా విజయనగరం పట్టణ ప్రజలకు 0.48 టిఎంసిల త్రాగునీరు అందుతుంది. అంతేకాకుండా భోగాపురం

(మిగతా 2లో)

## యువత దేశానికి నూతన గతిశక్తి




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశానికి నూతన గతిశక్తిగా యువతరం నిలుస్తారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఏయూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ఉద్యోగ విజయోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలు వ్యక్తి ప్రగతిని నిర్దేశిస్తాయన్నారు. మానవ సంబంధాలను పెంపొందించేవిగా ఆర్ట్స్ కోర్సులను చెప్పవచ్చునన్నారు. విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ఎంతో దూరదృష్టితో ఆర్ట్స్ కోర్సులతో వర్సిటీని స్థాపించారన్నారు. మీరు పొందిన విద్య, మీ తెలివితేటలు మీలో అహం(ఇగో)ని పెంచకూడదన్నారు. సృజనాత్మక ఆలోచనలతో అంకుర పరిశ్రమలను స్థాపించాలని, వీటికి అవసరమైన సంపూర్ణ మార్గదర్శకం వర్సిటీ పరంగా అందిస్తామన్నారు. వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, మనకు ఎదురయ్యే ప్రతీ సమస్య వెనుక ఒక అవకాశం ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ప్రతీ రోజు తల్లిదండ్రులతో మాటాడాలని విద్యార్థులకు సూచించారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ దేశానికి ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ ఎంతో అవసరమన్నారు.విలువల్లో రాజీ పడకుండా, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో గత నాలుగు సంవత్సరాలుగా అభ్యసనానికి అనువైన వాతావరణాన్ని కల్పించడం జరిగిందన్నారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ ప్రతిభావంతులైన యువతే ప్రపంచానికి గర్వకారణంగా నిలుస్తారన్నారు. తల్లిదండ్రుల విలువ తెలుసుకుని మసలుకోవాలని హితవు పలికారు.ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ మాట్లాడుతూ మంచి సాంప్రదాయానికి ఏయూ శ్రీకారం చుట్టిందన్నారు. వర్సిటీ అభివృద్ధిని, నవ్య ఆలోచనలతో పనిచేస్తున్న విధానాన్ని ప్రజానీకం ఆసక్తిగా చూస్తోందన్నారు. ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు మాట్లాడుతూ రికార్డు స్థాయి వేతనాలలో ఉద్యోగాలను తమ కళాశాల విద్యార్థులు సాధించారన్నారు. ఆర్ట్స్

(మిగతా 2లో)

## బిఆర్‌టీఎస్ రోడ్డును పరిశీలించిన నూతన కమిషనర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖ నగరంలో 15వ ఆర్థిక నిధులతో జివిఎంసి చేపట్టిన పలు రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జివిఎంసి ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జోన్-2, వార్డు నెంబర్ 12లో గల బిఆర్టిఎస్ రోడ్డు సాయిబాబా దేవాలయం నుండి చిన్నగదిలికి వెళ్లే రోడ్డు నందు జరుగుచున్న రోడ్డు పనులను పరిశీలించారు.

ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టి, జరుగుచున్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూపరెంటెండింగ్ ఇంజనీర్(ప్రాజెక్ట్) గోవిందరావును కమిషనర్ ఆదేశించారు. సాయి బాబా దేవాలయం నుండి చిన్నగదిలికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్‌లతో

(మిగతా 2లో)

## సీటిస్తే గెలిచి చూపిస్తా : యాదవ ప్రముఖుడు అప్పలరాజు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర యాదవ మహాసభ అధ్యక్షులు డాక్టర్ నమ్మి అప్పలరాజు ఇప్పుడు రాజకీయాల పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. ఇంతకాలం తనదైన శైలిలో బీదలకు, ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందిస్తూ జన మిత్రుడిగా పేరుగాంచిన అప్పలరాజు గురించి చెప్పాలంటే చాలానే ఉంది.

సౌమ్యుడు, ఉన్నత విద్యావంతుడు, వాణిజ్య రంగంలో నిలదొక్కుకొని పలువురికి ఉపాధి కల్పిస్తూ ప్రజలకు ఆపద్బాంధవుడిగా కనిపిస్తున్న నమ్మి అప్పలరాజు ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్ని కులాల వారికి సుపరిచితులే. ఇక్కడ బలమైన ఓటరు వర్గంగా పేరుపొందిన యాదవ కులం ఆయనను తమ నాయకుడిగా అభిమానిస్తుండగా అది రాష్ట్ర స్థాయికి ఎదిగి ఆయన రాష్ట్రంలో ఎందరితోనో స్నేహ సంబంధాలు నిర్వహించుకునే స్థాయికి ఎదిగింది.

సహాయానికి, ధర్మానికి పేరుగాంచిన అప్పలరాజు తన సంపాదనలో 20శాతం ప్రత్యేకంగా ప్రజలకు సహాయం చేసేందుకు కేటాయించడం చెప్పుకోదగిన విషయం. అప్పలరాజు నీతి, నిజాయితీ, ప్రజాసేవ పట్ల ఆకర్షితులైన యాదవ యువత ఆయనను అనకాపల్లి నుండి పార్లమెంట్‌కు పోటీ చేయవలసిందిగా ఆహ్వానిస్తున్నారు. అయితే మొన్నటి వరకు సమాజ్‌వాది పార్టీలో నాయకుడుగా ఉన్న ఆయన ప్రస్తుతం స్థానికంగా ఏ పార్టీలోనూ చేరలేదు. అప్పలరాజును అభ్యర్థిగా చేసుకోవాలని పలు ప్రాంతీయ పార్టీల స్థానిక నాయకులు అధిష్టానాలకు సిఫార్సు చేస్తున్నారు. అప్పలరాజు తమ అభ్యర్థి అయితే సీటు గ్యారంటీ అని వారు నమ్మకంగా చెబుతున్నారు. ఇటీవలే ఒక బలమైన ప్రాంతీయ పార్టీ పరిశీలకులు అప్పలరాజు గురించి స్థానికంగా విచారించి ఆయన ప్రజాబలం గురించి అవగాహనకు వచ్చినట్లు చర్చలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఖర్చు పెట్టకుండా ఓట్లు పొందగలిగే ఏకైక నియోజకవర్గంగా అనకాపల్లి పేరుగాంచింది. ఇక్కడ డబ్బుని లెక్క చేయక అభ్యర్థికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తారని రాజకీయ పరిశీలకులు ఎప్పుడో నిగ్గుతేల్చారు. పప్పల చలపతిరావు వంటి నాయకులు అనకాపల్లి నుండి ఎన్నికల సంఘం ఇచ్చిన పరిమితికి లోబడి డబ్బులు వెచ్చించి గెలిచిన అనుభవాలు అందరికీ అవగమే. ఇప్పుడు నమ్మి అప్పలరాజును నమ్మి ఆయనకు సీటు కేటాయిస్తే గెలుపు గ్యారంటీ అని అన్నివర్గాల యువతరం ఉత్సాహంగా చెబుతోంది.

**ఇంటర్వ్యూ : తులసీరామ్**

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED ®
HEALTH AND HAPPINESS
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

(మొదటి పేజీ తరువాయిలు)

### భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి నేడు శంకుస్థాపన

విమానాశ్రయానికి, నిర్వాసిత కాలనీలకు రోజుకు 5 ఎంఎల్‌డిల నీటిని సరఫరా చేస్తారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఏర్పాటయ్యే పరిశ్రమలకు సైతం ఈ ప్రాజెక్టు నుంచే నీటిని సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**మత్స్యకారులకు దిక్సూచి...ఫిష్ ల్యాండింగ్ సెంటర్**

చింతపల్లివద్ద నిర్మించే ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపనుంది. సుమారు రూ.23.73 కోట్లతో, ఆరు ఎకరాల స్థలంలో నిర్మించే ఫిష్ ల్యాండింగ్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి నేడు ప్రారంభిస్తారు. జిల్లాలో విస్తరించి ఉన్న తీరప్రాంతంలోని 4వేల మత్స్యకార కుటుంబాలతోపాటు శ్రీకాకుళం, విశాఖ జిల్లాల మత్స్య కారులకు కూడా ఈ ల్యాండింగ్ సెంటర్ ఎంతో మేలు చేకూర్చుతుంది. ప్రధానంగా ఈ ప్రాంతంలోని నైపుణ్యం ఉన్న మత్స్యకారులు, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల తీర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. సముద్రంలోకి ప్రవేశించే సమయంలో కెరటాల వల్ల సంభవించే ప్రమాదాలు నివారింపబడి, గంగపుత్రుల ప్రాణాలకు రక్షణ లభిస్తుంది. ఈ ప్రాంతం పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందుతుంది.

**సిఎం పర్యటన షెడ్యూల్ ఇలా..**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఉదయం 8 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10 గంటలకు భోగాపురం మండలం ఎ.రావివలస గ్రామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.25 గంటలకు సవరివిల్లి వద్ద ఏర్పాటు చేసిన జీఎంఆర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌కు చేరుకొని, ఆ సెంటర్‌ను సందర్శిస్తారు. భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం, తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ మిగులు పనులకు సంబంధించిన శిలాఫలకాలను అక్కడే ఆవిష్కరిస్తారు. 10.55 గంటలకు సమీపంలోని బహిరంగసభ వేదిక వద్దకు చేరుకొని ప్రసంగిస్తారు. సభ అనంతరం 1.20 గంటలకు అక్కడి నుంచి విశాఖ పర్యటనకు బయలుదేరుతారు.

### యువత దేశానికి నూతన గతిశక్తి

కోర్సులు చదివే విద్యార్థులు అధికంగా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించే దిశగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి వి.ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించి, విద్యార్థులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసారు. అనంతరం కళాశాలకు చెందిన 202 మంది విద్యార్థులకు 350కిపైగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. త్వరలో 20కిపైగా సంస్థలు నియామకాలు జరపడానికి రానున్నాయని, మరికొన్ని సంస్థలు ఎంపిక అయిన విద్యార్థుల జాబితా పంపవలసి ఉందని, ఉద్యోగాల సంఖ్య మరింత పెరుగుతుందని ప్లేస్‌మెంట్ అధికారి తెలిపారు.

### బిఆర్‌టీఎస్ రోడ్డును పరిశీలించిన నూతన కమిషనర్

పాటు, రోడ్డు మధ్య విభాగినిలను కూడా ఏర్పాటు చేసి రోడ్డును నిర్మించాలన్నారు. అవసరమైన చోట కల్వర్టు నిర్మాణం చేసి, గ్రీన్ ఫెన్సింగ్ వేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆ వార్డులో రోడ్లపై వ్యర్థాలను గమనించిన కమిషనర్ 12వ వార్డులో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ సరిగా ఎందుకు జరగడం లేదని శానిటరీ ఇన్స్పెక్టర్ ను నిలదీశారు. ఇక పై రోడ్లపై, డంపర్ బిన్నుల వద్ద వ్యర్థాలు కనిపించకూడదని, ప్రతి రోజూ ప్రతి ఇంటి నుండి శత శాతం వ్యర్థాల సేకరణ జరగాలని కమిషనర్ ఆదేశించారు.

# ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దుతాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా దిద్దనున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రామాయపట్నం పోర్టు, భోగాపురం ఎయిర్పోర్ట్, మూలపేట పోర్టు, అదానీ డేటా సెంటర్ వంటి అనేక బృహత్తర ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఆ ప్రకటనలకు జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు వాస్తవ రూపం కల్పిస్తున్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులను, మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ, 4,265 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మూలపేట పోర్టుకు కొద్ది రోజుల కిందట స్థాపన చేశారు. దీనివలన పారాదీప్ నుంచి విశాఖపట్నం వరకు ఉన్న తీరం అంతా అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఈ పోర్టు వలన వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని ఆయన తెలియజేశారు. రెండున్నర సంవత్సరాలలో మూలపేట పోర్ట్ ను పూర్తి చేయగలిగితే శ్రీకాకుళం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు.3,500 కోట్ల రూపాయలతో నిర్మించనున్న భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ 2025 సెప్టెంబర్ నాటికి పూర్తి అవుతుందని, వీటి వలన వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అమర్నాథ్ పేర్కొన్నారు. అదేవిధంగా విశాఖపట్నం నుంచి భోగాపురం వరకు 6500 కోట్ల రూపాయలతో ఆరు లైన్ల రహదారిని నిర్మించడానికి నితిన్ గట్కరి అంగీకరించారని, దీనికి సంబంధించి 1200 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని అమర్నాథ్ చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే విశాఖపట్నం, విజయనగరం ట్విన్ సిటీలుగా మారనున్నాయని ఆయన చెప్పారు. కాగా విశాఖ ఐటీ సెజ్ లోని వైజాగ్ టెక్ పార్క్, ఐటీ పార్క్, రిక్రియేషన్ సెంటర్, స్కిల్ యూనివర్సిటీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేయనున్నారని ఇవన్నీ అందుబాటులోకి వస్తే విశాఖ నగరం దేశంలోనే ఆర్థికంగా అగ్రస్థానంలో నిలుస్తుందని అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో ఉన్న మన రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ అండ్ ఐటీ క్లస్టర్లలో 64 సంస్థలు ఎంఓయూలు జరిగాయని అని చెప్పారు.

త్వరలోనే రానున్న వివిధ పరిశ్రమల ద్వారా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అమర్నాథ్ వివరించారు.

# నకిలీ మావోయిస్టుల అరెస్ట్



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** మన్యంలో నకిలీ మావోయిస్టులుగా చలామణీ అవుతున్న రోడ్లు, వంతెనలు నిర్మాణం చేపట్టే గుత్తేదారులను, గ్రామ పెద్దలను బెదిరిస్తూ వారి వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్న నకిలీ మావోయిస్టులను అరెస్టు చేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి మాట్లాడుతూ గత నెల 28న నకిలీ మావోయిస్టులు గ్రీన్ దుస్తులు ధరించి, తుపాకులు చేత బూని జి మాడుగుల మండలం లువ్వాసింగి, చింతపల్లి మండలం తమ్మెంగుల, కుడుముసారి పంచాయతీ సర్పంచ్ ల ద్వారా 30 లక్షల రూపాయలు ఇవ్వకపోతే జి మాడుగుల మండలం లువ్వాసింగి పంచాయతీ పరిధిలోని అలగం వంతెన నిర్మాణాన్ని, అదేవిధంగా చింతపల్లి మండలం బలపం పంచాయతీ పరిధిలోని ఎర్రగుప్ప వద్ద జియో టవర్ కేబుల్ నిర్మాణం చేపడుతున్న యంత్రాలను దగ్ధం చేసి, చంపుతామని గుత్తేదారున్ని బెదిరించడంతో గత నెల 30న జి మాడుగుల పోలీస్ స్టేషన్ లో భయభ్రాంతులకు గురై గుత్తేదారుడు బండి వెంకట సుబ్బయ్య ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. 2009 నుంచి 2015 మధ్య కాలంలో జి మాడుగుల మండలం బోయతిలి పంచాయితీ, రొయ్యల గడ్డ గ్రామానికి చెందిన గెమ్మెలి సత్తిబాబు, కిల్లంకోట ఏరియా కమిటీ మలేషియా కమాండర్ గా పని చేసిన కాలంలో జిమాడుగుల మండలం గుదలం వీధి ఆశ్రమం దాడిలో పాల్గొన్నారని. అలాగే జి మాడుగుల మండలం కిల్లంకోట పంచాయతీ పరిధిలోని చీడిమెట్ల గ్రామానికి చెందిన ములజంగి చిన్నారావు 2013 నుంచి 2015 మధ్యకాలంలో కిల్లంకోట ఏరియా మిలీషియా సభ్యునిగా పనిచేసిన కాలంలో 2014లో బలపం గ్రామానికి చెందిన బచ్చలి బాలకృష్ణ హత్య ఘటనతో పాటు జి.మాడుగుల మండలం గుధలం వీధి ఆశ్రమం దాడిలో పాల్గొన్నారన్నారు. వీరి ఇరువురు మావోయిస్టు పార్టీతో సంబంధం లేకుండా ఉంటూ అదే మండలం చుట్టిమెట్ట గ్రామానికి చెందిన కిలో ఏప్ర, మరి కొంతమంది యువతను నకిలీ మావోయిస్టులుగా తయారుచేసి గ్రామాలలో సంచరిస్తూ రహదారులు, వంతెనలు నిర్మాణం చేపడుతున్న గుత్తేదారులు, గ్రామాలలో డబ్బున్న గ్రామ పెద్దలను సైతం మారనాయుధాలు చూపించి డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఇవ్వకపోతే చంపుతామని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ 30న గుత్తేదారుడు ప్రాణభయంతో లువ్వాసింగి సర్పంచ్ ద్వారా ఐదు లక్షల రూపాయలు నకిలీ మావోయిస్టులకు పంపించగా తమకు ముష్టి వేస్తున్నారా... ఇస్తే 30 లక్షలు ఇవ్వండి లేదంటే వంతెన, జియో టవర్ కేబుల్ నిర్మాణం చేపడుతున్న గుత్తేదారుడుని యంత్రాలను కాల్చివేస్తామంటూ బెదిరించారన్నారు. గుత్తేదారుడు ఫిర్యాదు మేరకు జిమాడుగుల సిఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాసరావు సిబ్బందిని వెంటబెట్టుకొని అలగం వంతెన నిర్మాణం జరుగుతున్న ప్రాంత సమీపంలో ఐదుగురు వ్యక్తుల కోసం మాటువేసి ముగ్గురు వ్యక్తులను పట్టుకోగా మరో ఇద్దరు వ్యక్తులు తప్పించుకొని పారిపోయారని. పారిపోయిన ఇద్దరు వ్యక్తులను పట్టుకునేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. నకిలీ మావోయిస్టులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. నకిలీ మావోయిస్టులను పట్టుకునేందుకు నిరంతరం శ్రమించిన జిమాడుగుల సిఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐ మధు, హెడ్ కానిస్టేబుల్ అప్పలరాజు, పోలీస్ సిబ్బంది సత్య రావు, కిరణ్, వర్మ, కిషోర్, అప్పలరాజు, హోంగార్డు పడాల్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సిఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపిఎంపీ, బిఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బిపిటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

విశాఖ సమాచారమ్

బుధవారం 03-05-2023

## నిర్లక్ష్యానికి శిక్షలు లేవా ?

మొన్న వాకపల్లి గిరిజనులపై అత్యాచారాల కేసు, నిన్న రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ దహనం కేసు కేవలం దర్యాప్తు అధికారుల వైఫల్యం కారణంగా వీగిపోయాయి. ఇలాగే ఎన్నెన్నో నేరాలు దర్యాప్తు అధికారుల అసమర్థత, కావాలని నిందితులకు చేసే సహకారం, ప్రలోభాలకు లొంగిపోవడం వంటి విషయాలలో జరుగుతున్నాయి. దర్యాప్తు అధికారులు స్వతంత్రంగా చట్టబద్ధంగా పనిచేయకుండా ఉన్నతాధికారుల లేదా ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో చట్టపరిధిని ఉల్లంఘించి నేరస్థులకు సహకరిస్తున్నారా ? అనేది ఈరోజు ప్రజల మదిలో అర్థంకాని ప్రశ్నగా మిగిలిపోయింది.

విశాఖపట్నం జిల్లా పరిధిలో గతంలో ఉండే వాకపల్లి అనే గ్రామం పాడేరు శివార్లలో నాగరికతకు అంతంత మాత్రపు స్థితిలో ఉంది. ఈ గ్రామంలో నూరుశాతం గిరిజనులు వ్యవసాయం జీవనాధారంగా తినీ తినక రోజులు వెళ్లబుచ్చుతుంటే, తీవ్రవాదులు ఆ గ్రామంపై విరుచుకుపడి గ్రామస్థులను బెదిరించి వారి నుండి ఆహారం స్వీకరించి ఆశ్రయం పొందారనే విషయంపై విచారణ నిమిత్తం సాయుధ పోలీసులు ఆ గ్రామంపై దండెత్తారు. గ్రామస్థులను అనునయించి వారి ద్వారా విషయాలు సేకరించవలసిందిపోయి వారిని భయభ్రాంతులను చేసి మహిళలను వివస్త్రలుగా మార్చి, వారిపై అత్యాచారానికి పాల్పడ్డారనే విషయం ఆరోజుల్లో సభ్యసమాజాన్ని తల దించుకునేలా చేసింది. ఈ విషయంపై అనేక సంస్థలు నిజ నిర్ధారణ చేసేందుకు వాకపల్లి గ్రామంలో పర్యటించి గిరిజనులు తమపై అత్యాచారాలు జరిగినట్లుగా చేసిన ఫిర్యాదు వాస్తవమేనని ధృవీకరించాయి. స్థానికులు కూడా ఇది వాస్తవమేనని ఎలుగెత్తి ఆక్రోశించారు. ఇలాంటి విషయాల్లో అత్యధిక శ్రద్ధతో పరిశీలన జరిపి, వాస్తవ నిర్ధారణ ఆధారంగా తగు చర్యలు తీసుకోవల్సిన ప్రభుత్వం బలవంతంగా ఒక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసి గిరిజనుల మనోభావాలను నిరాశకు గురి చేసింది. సదరు ప్రత్యేక బృందం వెంటవెంటనే జరపవలసిన పరిశోధనను, నిజ నిర్ధారణను నిదానంగా జరిపి చివరకు న్యాయస్థానంలో ఎటువంటి రుజువులు సమర్పించలేక నిందితులను యధేచ్ఛగా విడుదల చేసేందుకు దోహదపడింది. ఇలాంటి సంఘటనలపై కేంద్ర బృందంగాని, పదవిలో ఉన్న న్యాయమూర్తిగాని విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వచ్చేవి. బాధితులకు అండగా ఉండవలసిన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఉదాశీనంగా ఉన్న విషయాన్ని అందరూ గమనిస్తూనే ఉన్నారు.

ఇక మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం నేతృత్వంలో జరిగిన కుల సమావేశం అకస్మాత్తుగా రగిలిపోయి వెయ్యికి పైగా ప్రయాణీకులతో వెళుతున్న ఒక రైలుపై దాడి చేసి ప్రయాణీకులను భయపెట్టి, వారిని క్రిందకు దించి రైలును దగ్ధం చేస్తే అటువంటి ప్రమాదంలో అదనంగా పోలీస్ వాహనాలు కూడా కాలిపోతే ఈ కేసులో నేరస్థులను పట్టుకొని శిక్షింపచేయవలసిన దర్యాప్తు అధికారులు కొంతమందిని మొక్కుబడికి అరెస్టు చేసి చివరికి వారిపై నేరం రుజువు చేయలేక వదిలివేస్తే మరి రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌ను దహనం చేసింది ఎవరు? పోలీస్ వాహనాలను దగ్ధం చేసింది ఎవరు?

ఇలాంటి సంఘటనలప్పుడు కూడా నేరాలను రుజువు చేయలేని అసమర్థత మన పోలీసు శాఖకు ఉంది అంటే ఎవరూ ఒప్పుకోరు. ఆంధ్రా పోలీసులు శక్తి సామర్థ్యాలు దేశవ్యాప్తంగా ప్రజలందరికీ తెలుసు. కానీ ఈ దర్యాప్తుల వైఫల్యం వెనుక ఎవరో ఉండి ఇదంతా నడిపించారని అర్థం అవుతుంది. ఇలాంటి సంఘటనలు నేరగాళ్లకు మరింత ధైర్యం కలిగిస్తాయి. ఎలాంటి ఘోరాలకైనా తెగబడవచ్చని, సునాయాసంగా తప్పించుకోవచ్చని చెప్పకనే చెబుతాయి. అధికారం చేతిలో ఉన్న వ్యక్తి ప్రజలను కన్నబిడ్డలు కంటే ఎక్కువ భద్రతగా చూసుకోవాలి. కానీ ఇలాంటి సంఘటనల్లో ప్రజాద్రోహానికి పాల్పడితే ప్రజాస్వామ్య పాలనకే మాయనిమచ్చ ఏర్పడుతుంది.

## 'గడపగడప'కు గైర్హాజరైన అధికారులపై మంత్రి అమర్నాథ్ ఆగ్రహం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అధికారులు, సిబ్బంది గైర్హాజరు కావడంపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కసింకోట మండలం జమ్మదుల పాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్, ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు, సిబ్బంది హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు, ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులు సిబ్బంది పూర్తిగా హాజరు కాలేదని, మిగిలిన కొన్ని శాఖల సిబ్బంది ఆలస్యంగా కార్యక్రమంలో పాల్గొన్నారని తెలుసుకున్న మంత్రి అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారికి మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే డిప్యూటీ తాసిల్దార్ గైర్హాజరుపట్ల మంత్రి అమర్నాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జమాదులపాలెం గ్రామంలో పర్యటించిన మంత్రి అమర్నాథ్ లబ్ధిదారులకు లబ్ధి పత్రాలను అందజేశారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీల పరిస్థితిని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన డ్రైనేజీల నిర్మాణానికి 15 లక్షల రూపాయలు తక్షణం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుపై కూడా సంబంధిత అధికారులతో చర్చించారు. గ్రామంలో ఆయా కుటుంబాలలో వ్యక్తిగత సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులను పిలిపించి ఆయా సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ రూపొందించిందని, అవి సక్రమంగా అందుతున్నాయా? లేదా? తెలుసుకోవడం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమం పట్ల ఉద్యోగులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత దగ్గరగా తీసుకువెళ్లడంలో వారి పాత్ర కీలకంగా ఉన్నందువలన, ప్రభుత్వం ఇచ్చిన దిశ నిర్దేశాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని, ఈ విషయంలో సిబ్బంది నిర్లిప్తత వహిస్తే సహించబోమని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

స్థానిక సమస్యల పరిష్కార విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపిస్తే మరిన్ని పథకాలు ప్రజలకు అందజేస్తామని అమర్నాథ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కసింకోట ఎంపీపీ, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనమే పరిశుభ్రత



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో పచ్చదనమే పరిశుభ్రత లో భాగంగా మండలంలో గల కవగుంట గ్రామంలో సర్పంచ్ దాసరి కుమారి వరహాలు అధ్వర్యంలో ఆర్ అండ్ బి రోడ్డు ఇరువైపులా వేసిన మొక్కల జంటలను, చిలువలను తొలగించి మొక్కలను రూపుదిద్దడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రావికమతం నుండి కింతలకి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు మార్గంలో కవగుంట రెవెన్యూ పరిధిలోగల సుమారు 1500 మీటర్లు పొడవు గల రోడ్డు మార్గంలో 600 మొక్కలను వేయడం జరిగిందన్నారు. వాటిని పరిరక్షించడం, మొక్కలు ఏపుగా పెరిగేందుకుగాను ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పనిచేయడం జరుగుతుందన్నారు. చెట్లు పెంచడం వలన నీడ, కలప, అలాగే వాతావరణ కాలుష్యం, వర్షాభావ ప్రభావం , మరి కొన్ని మొక్కలు ఔషధాలకు మొదలగు ప్రయోజనాలను పొందవచ్చునన్నారు. ఏది ఏమైనా కవగుంట గ్రామపంచాయతీ పరిధిలో పచ్చదనం బిపరిశుభ్రత, పారిశుధ్యం ,మంచినీటి సదుపాయం ,ఎలక్ట్రికల్ సదుపాయం ,మొదలగు కల్పనకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు .ఈ రోడ్డు మార్గం గుండా కింతలి, పొంగలిపాక, శివరాంపురం, కవగుంట, బుడ్డి బందా, జగన్నాధపురం, అగ్రహారం, కొమిరా, చిన్నపాచిల, గుమ్మాలపాడు, జేడిపేట, వమ్మలి తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఇదే రోడ్డు గుండా ప్రయాణాలు చేస్తూ ఉంటారు. ఎండాకాలంలో నీడను, చల్లదనాన్ని ఇస్తుందన్నారు. ఈ మొక్కలు మనిషికి ఎంతో రక్షణ కల్పిస్తాయనీ తెలిపారు. మొక్కను నాటి వాటిని పరిరక్షించుకోవడం మనందరి సామాజిక బాధ్యతగా గుర్తించి పనిచేయడం జరుగుతుందని తెలిపారు.

## గిరిజన గ్రామాలకు సౌకర్యాలు కల్పించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హుకుంపేట మండల కాంగ్రెస్ కమిటీ బృందం మంగళవారం అరకు వేలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉబ్బేటి నాగేశ్వరరావు హుకుంపేట మండలం పాతకోట పంచాయతీ. పెట్టు గోడలు. ఆదిమాజాతికి చెందిన గ్రామంలో పర్యటించడం జరిగింది. ఈ గ్రామంలో సుమారు ఐదు కిలోమీటర్ల రోడ్డు మధ్యలో ఆపేయడం వలన గర్భిణీ స్త్రీలు అత్యవసర పరిస్థితుల్లో మండల కేంద్రానికి రావాలన్నా 108 వాహనము రావడానికి కూడా చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ గ్రామంలో విద్యార్థులు ఉన్న పాఠశాల భవనం లేదు బాలింతలు చూలింతలు ఉన్న అంగన్వాడి భవనం లేదు పరిసర గ్రామాలకు మౌలిక సదుపాయాలు . తక్షణమే సందర్శించి పి.టి.జి గ్రామ సమస్యను పరిష్కార మార్గము చూపాలి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పాడేరు వారు తక్షణమే స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజల తరపునకాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పూజారి రామారావు ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు పెనుమల కాంతి.రాజు. మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సిదరి రాదలక్ష్మి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపారంగి వెంకట్ బాబు కొర్ర నర్సింగరావు పి. రమేష్ .పి.కుమారి కిల్లో రమ్మీ గ్రామస్తులు. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై ఆశ కార్యకర్తల వినతి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ, వాడచీపురుపల్లి, పీహెచ్సీలు వద్ద ధర్నా నిర్వహించి, వైద్యాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ యూనియన్ మండల అధ్యక్షురాలు వెన్నెల లక్ష్మి ,కార్యదర్శి ఏ వరలక్ష్మి మాట్లాడుతూ ఆశా కార్యకర్తల ఉద్యోగాల ప్రకటన ఇవ్వాలని అదనపుపనులు అప్పగించరాదని, గ్రామ వార్డు సచివాలయాల్లో ఆశా కార్యకర్తలు ఉండాలని ఒత్తిడి ఆపాలని సబ్ సెంటర్ కి రోజు రావాలి సంతకం పెట్టాలి అనే నిబంధన ఉండరాదని అన్నారు. ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు .గ్రూప్ ఇన్సూరెన్స్ మేటర్నిటి సెలవులు ఇవ్వాలన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలి ఆశా కార్యకర్తలపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సంక్షేమ పథకాల అమలు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, పి సత్యవతి, లక్ష్మి, మాని, జయ, పి.మాణిక్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో డ్రాగన్ లైన్స్‌కు పతకాలు



**పరవాడ,(విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం లేపాక్షి కల్యాణ మండపంలో యంగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30 న నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2023 పోటీల్లో పరవాడ మండలం జాలారిపేట, సమ్మంగిపాలెం, మంగప్పయ్యగారి వూరు , హనుమాన్ నగర్ డ్రాగన్ లైన్స్ సంస్థకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలను సాధించారు. ఈ సందర్భంగా కోచ్‌లు గా వ్యూవరించిన గ్రాండ్ మాస్టర్ నూకరాజు, గొర్లె పుష్పారావు, ఒలిశెట్టి ప్రసాద్, తులసీ రావు గారులను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేసారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం: సీపీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది , మే 1 న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

నగరంలో పలు ప్రాంతాలలో 50 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరినామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 63 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 27 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1087 కేసులు నమోదు చేశారు. ఆటో వయొలెషన్ కేసులు 83 నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తూ 88 మందితో దిశ యాప్ ను డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బందో బస్త్ నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



లడాఖ్‌లో కోల్ అండ్ స్టీల్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రాకేష్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి

## ఆరిలోవలో పోలమాంబ ఆలయం వద్ద అన్నదానం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ చిన్నగదిలి 12 వ వార్డు నేతాజీ నగర్ ,రామలక్ష్మణ పురం ఆధ్వర్యంలో శ్రీ పోలమాంబ అమ్మవారి నెల పండుగ మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖతూర్పునియోజికవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామ కృష్ణ బాబు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు . ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాయన వెంకట అప్పారావు , 12 వవార్డు టిడిపి ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు , గాడి సత్యం, పోలరావు ,పోతిన భరత్ , సుంకర శ్రీను, రెడ్డి రామూర్తి, బుద్దాల తేజ, వంశి , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్‌తో పరవాడ డి.ఎస్.పి భేటీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పరవాడ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కే.వీ.సత్యనారాయణ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మిందిలోని మంత్రి క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఆయన అమర్నాథ్ తో వివిధ అంశాలపై చర్చించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ ఎస్ఐ కుమార్



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): హనుమంతవాక జంక్షన్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం జై హనుమాన్ క్యాబ్ స్టాండ్ మంగళవారం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది. క్యాబ్ స్టాండ్ సభ్యులు తమ సొంత నిధులతో ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని ట్రాఫిక్ ఎస్ ఐ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సభ్యులు పాండు, చిన్న ,రాజు రవి ,అప్పలరాజు, మురళి ,తిరుపతి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ మంజూరు





అమరావతి: రాష్ట్ర ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 2022 జనవరి 1 నుంచి ఇవ్వాల్సిన డీఏ బకాయిలను మంజూరు చేస్తూ తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు 7.73 శాతం డీఆర్ మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

2023 జూలై 1 నుంచి కొత్త డీఏను జీతంతో కలిపి ఇస్తామని తెలిపింది. డీఏ బకాయిలను 3 సమాన వాయిదాల్లో సెప్టెంబర్, డిసెంబర్, మార్చిలో చెల్లిస్తామని వెల్లడించింది. కొత్త డీఏతో కలిపి ఉద్యోగుల డీఏ 22.75 శాతానికి చేరిందని ప్రభుత్వం పేర్కొంది.

జులై జీతంతో కలిపి డీఏను విడుదల చేయనున్న క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వ ఉద్యుగల ఫెడరేషన్ అధ్యక్షుడు వెంకట్రామి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

వైద్యారోగ్యశాఖపై సీఎం వైఎస్ జగన్ సోమవారం సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వైద్యారోగ్యశాఖలో ఉన్న రిక్రూట్‌మెంట్ బోర్డ్ వెంటనే వాటికి సంబంధించిన ఖాళీలను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడ కూడా సిబ్బంది లేదనే మాట రాకూడదని స్పష్టం చేశారు.

సీఎం జగన్ మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆడిట్ చేయాలని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, మందులు కూడా సరిపడా ఉండేలా చూసుకోవాలి. దీని వల్ల దాదాపుగా సమస్యలు సమసిపోతాయని సీఎం తెలిపారు. కాగా, రాష్ట్రంలో కోవిడ్ పూర్తిగా అదుపులో ఉందని.. గత వారం రోజుల్లో దేశ వ్యాప్తంగా నమోదైన కేసుల్లో రాష్ట్రం 23వ స్థానంలో ఉందన్నారు. ఇస్పత్రుల్లో చికిత్స పొందుతన్న వారి సంఖ్య ప్రస్తుతం 24 మంది అని తెలిపారు.

మరోవైపు, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయాలని ఆదేశించారు. దీంతో అధికారులు వాటికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. కాగా, కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ పనులపై సీఎం సమీక్షించారు. కొత్త మెడికల్ కాలేజీల వల్ల రాష్ట్రంలో అదనంగా 2100 ఎంబీబీఎస్ సీట్లు వస్తాయన్నారు. ప్రస్తుతం ఉన్న 2185 మెడికల్ సీట్లకు ఇవి అదనమని చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల కాలేజీల్లో తరగతులు ప్రారంభమవుతాయని, ఈ ఐదు కాలేజీల ద్వారా 750 సీట్లు అందుబాటులోకి వస్తాయని సీఎం జగన్ తెలిపారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



తిరుపతి: ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. 15 కంపార్ట్‌మెంట్లల్లో భక్తులు వేచి ఉంటోన్నారు. టోకెన్ లేని భక్తులకు స్వామివారి దర్శనానికి 14 గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అంచనా వేస్తోన్నారు. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోన్నారు. తాజాగా తిరుమలలో హనుమజ్జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు ఈ వేడుకలను కన్నులపండువగా సాగనుంది. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులను ఆకట్టుకునేలా ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.

అంజనాద్రి, ఆకాశ గంగ, నాద నీరాజనం వంటి వేదికలపై ప్రతిరోజు అన్నమాచార్య, దాససాహిత్య కళాకారులతో ప్రత్యేక కార్యక్రమాలను జరుపనున్నారు. హిందూ ధర్మప్రచార పరిషత్ ప్రాజెక్టు ఆధ్వర్యలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. హనుమంతుని జన్మ విశేషాలపై ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేయనున్నారు.

ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం, శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత యూనవర్సిటీ, శ్రీవేంకటేశ్వర ఉన్నత వేద అధ్యయన సంస్థకు చెందిన వేదపండితులతో ఆయా కార్యక్రమాలు రూపొందించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల కోసం ఆయా కార్యక్రమాలన్నింటినీ శ్రీవేంకటేశ్వర భక్తిఛానల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే హనుమజ్జయంతి వేడుకల సందర్భంగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ సందర్భంగా వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుచర్యలు తీసుకోనున్నారు. క్యూలైన్లల్లో వేచి ఉండే భక్తులకు అల్పాహారం, పాలు, మంచినీళ్లు అందించనున్నారు.

హనుమాన్ జయంతి ఏర్పాట్లపై టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ అధికారిణి సదా భార్గవి అధికారులతో సమీక్ష నిర్వహించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో ఈ భేటీ ఏర్పాటైంది. టీటీడీకి చెందిన అన్ని విభాగాల అధికారులు ఇందులో పాల్గొన్నారు. వేద విశ్వవిద్యాలయం, సంస్కృత విశ్వవిద్యాలయాల ఉప కులపతులు రాణిసదాశివమూర్తి, కృష్ణమూర్తి దీనికి హాజరయ్యారు.

నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే హనుమజ్జయంతి వేడుకల సందర్భంగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ సందర్భంగా వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుచర్యలు తీసుకోనున్నారు. క్యూలైన్లల్లో వేచి ఉండే భక్తులకు అల్పాహారం, పాలు, మంచినీళ్లు అందించనున్నారు.

## మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కు 5లక్షల సిఎం రిలీఫ్ ఫండ్



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ అయినా ముక్క మహాలక్ష్మి నాయుడు కు ఇటీవల ఊపిరితిత్తులు సంబంధించిన వ్యాధి తో అనారోగ్యం కీ గురియ్యారు.ఆయనకు వైద్య ఖర్చు లు నిమిత్తం చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 5లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో చలివేంద్రం



పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పిఠాపురం నియోజకవర్గ జర్నలిస్ట్ ల ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా గుడి సెంటర్ లో మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం లో జర్నలిస్టులు బాటసారులకు, ప్రజలకు చల్లటి మజ్జిగ అందచేశారు. ప్రజా సమస్యలను వెలికి తీయడమే కాకుండా,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాత్రికేయులను ప్రజలు అభినందించారు.వేసవి కాలంలో ప్రజల దాహార్తి ని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలుహర్షం వ్యక్తం చేశారు. కాగా గత మూడు సంవత్సరాలుగా వేసవి కాలంలో జర్నలిస్టులు చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## తారువ శ్రీ మర్లమాంబ అమ్మవారి సన్నిధిలో డిప్యూటీ సీఎం



దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): సుమారు 11 వసంతాల తరువాత జరుగుతున్నా మర్లమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో జరుగుతుంది. దూరప్రాంతాలలో ఉంటున్న గ్రామస్థులు రాకతో ఊరంతా కోలాహలంగా మారిపోయింది.

రెండు రోజులు జరిగే ఈ పండుగలో డిప్యూటీ సీఎం గ్రామస్థులను ఆప్యాయంగా పలకరిస్తూ అమ్మవారి సన్నిధిలో అధిక సమయం గడిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లను దగ్గర ఉండి పర్యవేక్షించారు. అనంతరం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను సమర్పించుకున్నారు.

## ప్రజా బాటలో పరుచూరికి మహిళల హారతులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు రెండవ రోజు జనసేన ప్రజా బాట కార్యక్రమంలో మహిళలు మంగళహారతులు పట్టారు. 83,84వార్డుల కు చెందిన , కొణతాల వీధి, సరిసావారి వీధి, కోట్ని నగర్, రైల్వే క్వార్టర్స్, రైల్వే స్టేషన్ జంక్షన్ లలో ప్రతీ ఇంటికి వెళ్లి భాస్కర్ రావు ప్రజలను కలిసి జనసేన పార్టీ కరపత్రాలు అందజేసారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీకి విజయం చేకూర్చాలని పవన్ కళ్యాణ్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. పర్చూరు తో పాటు జనసైనికులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## యువతకు పాలిటెక్నిక్ స్టడీ మెటీరియల్ అందజేసిన ఉపముఖ్యమంత్రి



దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): విద్యాభివృద్ధికి సీఎం జగన్ చేస్తున్న కృషి ఆదర్శంగానే గ్రామీణ ప్రాంతాలలోని యువత ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవడం తనకు ఆనందదాయకమని మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ మేరకు డిప్యూటీ సియం ముత్యాలనాయుడు సూచనతో దేవరాపల్లిలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఏప్రిల్ 25 న ఏపీ ఆర్ జె సి, పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడమైనది. శిక్షణ పొందుకుంటున్న యువతి,యువకులకు తారువలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి సహకారంతో స్టడీ మెటీరియల్ ను అందేజేశారు. ఈ కార్యక్రమంలో జెసియస్ మండల ఇంచార్జి కె.వి.రమణ, వైసిపి యువ నాయకులు కోరుప్రోలు శ్రీను పాల్గొన్నారు.

## బిక్కవోలులో మేడే వేడుకలు



బిక్కవోలు, (విశాఖ సమాచారమ్): బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని లారీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు మేడేని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సి ఐ టి యూ జెండాను ఎగరవేసి, స్వీట్లు పంచుకుని వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కుంద్రపు దేవుడు, సెక్రటరీ తాడి బాలకృష్ణ , మండ కృష్ణారెడ్డి, బొడపాటి శ్రీను, దుర్గాప్రసాద్, బొమ్మలాట విశ్వరాయలు,బొడా ఆనంద్, సూరంపూడి బుజ్జి, నాని, లారీ వర్కర్స్ పాల్గొన్నారు.

# 'ఉరి' విధానంపై కమిటీ వేశాం.. సుప్రీంకు తెలిపిన కేంద్రం



దిల్లీ: మరణశిక్ష పడిన ఖైదీలను ప్రస్తుతం అమలు చేస్తున్న ఉరితీత పద్ధతిని పరిశీలించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. దీనిపై చర్చలు జరుగుతున్నాయని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి సుప్రీంకోర్టుకు వెల్లడించారు.

"మరణశిక్ష పడిన ఖైదీలను ఉరితీసే పద్ధతి సరైనదేనా..? ఇతర ప్రత్యామ్నాయ పద్ధతులు ఉన్నాయా..? అనే అంశాల పరిశీలనకు నిపుణుల కమిటీ ఏర్పాటు అవసరమని సుప్రీంకోర్టు ఇచ్చిన సలహాను కేంద్రం పరిగణనలోకి తీసుకుంది. ప్రతిపాదిత ప్యానెల్‌లో సభ్యులను ఎంపిక చేసేందుకు కొన్ని ప్రక్రియలు ఉంటాయి. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయి. దీనిపై స్పందించేందుకు మరింత సమయం కావాలి" అని అటార్నీ జనరల్ తెలిపారు. ఇందుకు అంగీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ ధర్మాసనం.. ఈ కేసులో తదుపరి విచారణ తేదీని వేసవి సెలవుల తర్వాత ప్రకటిస్తామని స్పష్టం చేసింది.

మరణశిక్ష అమలులో ఉరితీసే పద్ధతికి ఉన్న రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ న్యాయవాది రిషి మల్హోత్రా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అమెరికాలో ప్రాణాంతకమైన ఇంజక్షన్ ద్వారా అమలు చేస్తున్న మరణశిక్షతో పోలిస్తే ఉరి తీయడమనేది అత్యంత క్రూరమైన, దారుణమైన విధానమని అందులో పేర్కొన్నారు. దీనిపై ఈ ఏడాది మార్చిలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఉరిశిక్ష అమలుకు మానవీయ పద్ధతుల్లో ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే అంశాలను పరిశీలించడానికి మరింత అంతర్లీన సమాచారం అవసరమని కేంద్రానికి సూచించింది. దీనిపై నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది.

# ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం : కలెక్టర్



కాకినాడ, (విశాఖ సమాచారమ్): రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ మద్దతు ధరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. ఉపరితల ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వరి పంట పొలాలను, ఆర్‌బీకేల ద్వారా జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియతో పాటు కళ్లాలపై ఉన్న ధాన్యాన్ని పరిశీలించేందుకు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మంగళవారం కరపలో పర్యటించారు. పెనుగుదురులో వరి పొలాలను, కళ్లాలపై ఉన్న ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆందోళన చెందనవసరం లేదని.. రైతుల ధాన్యాన్ని సకాలంలో ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. సోమవారం ఉదయం వర్షం కురిసిందని.. అంతకు ముందే రైతులను వర్ష సూచనపై అప్రమత్తం చేయడంతో ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పి ఉంచారన్నారు. ఒకవేళ ఎక్కడైనా వర్షం ప్రభావం చూపి తేమ తగ్గినా, రంగు మారినా ఆందోళన చెందనవసరం లేదని ఆ ధాన్యాన్ని కూడా ఆర్‌బీకేల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. ఎక్కువగా గాలులు లేకపోవడం వల్ల పంట నేలకొరిగే పరిస్థితి ఎదురుకాలేదని.. దీనివల్ల పంట నష్టం వాటిల్లదన్నారు. ఇప్పటికే ఆర్‌బీకేల ద్వారా 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని.. లక్ష్యాలతో సంబంధం లేకుండా బొండాలు రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. బొండాలు రకం ధాన్యం కొనుగోలుకు సంబంధించి వదంతులను నమ్మొద్దని సూచించారు. జిల్లాలో 12 బాయిల్డ్ రైస్ మిల్లులున్నాయని.. సామర్లకోట, పెదపూడి తదితర మండలాల నుంచి బొండాలు రకం ధాన్యం బాయిల్డ్ మిల్లులకు వస్తున్నాయని తెలిపారు. అధికారులు, ఆర్‌బీకే సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి.. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ తెలిపారు. పంట పొలాలను పరిశీలించిన అనంతరం పెనుగుదురులో జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష కార్యక్రమంలో భాగంగా సాగుతున్న స్టోన్ ప్లాంటేషన్ పనులను ఇన్‌ఛార్జ్ కలెక్టర్ పరిశీలించారు. లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తిచేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ వెంట డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, కరప తహసీల్దారు శ్రీనివాస్, ఎంపీడీవో కె.స్వప్న తదితరులు ఉన్నారు.

## ఘనంగా చిన పోలమాంబ జాతర



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 20 వార్డు శివాజీ పాలెంలో చిన పోలమాంబ అమ్మవారి పండగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం వేకువజాము నుంచి అమ్మవారికి మేళతాళములతో వేద పండితుల మధ్య పూజలు చేశారు. ఆ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశాఖ తూర్పు నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు . అనంతరం అమ్మవారి పూజ లు చేశారు. ఆయనతోపాటు స్థానిక వార్డు కార్పొరేటర్ ముప్పల లక్ష్మి సురేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు, శివాజీ పాలెం కాలనీ పెద్దలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. రాత్రికి పరస, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాల అలంకరణ అందరినీ ఆకట్టుకున్నాయి.

## Hospitals in Visakhapatnam (Vizag)

### Hospital & Address with Phone Numbers

**King George Hospital:**
Maharanipeta, Visakhapatnam – 530002, Tel: 0891-2564893

**Govt. Victoria Hospital:**
Chengalarao peta, Visakhapatnam. Tel: 0891-2562637

**Apollo Hospitals:**
Waltair Main Road Ram Nagar, Visakhapatnam – 530002. Tel: 0891 272 7272

**Abhaya Hospital:**
KGH Down, Visakhapatnam -2. Tel: 0891-2703444, 2703555

**A N Beach Hospital:**
#15-9-13/24, Krishna Nagar Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 326 8080, 0891 326 3339, 9849447777

**Anupama Surgical & Children Hospital:**
Dwaraka Nagar 3rd Lane, Visakhapatnam – 530016. Tel: 0891-666 2122, 274 8811, 9848193004

**Aditya Multicare Hospital:**
#18-1-33, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-256 6664, 9542220555, 9949877717

**Apoorva Hospital:**
#50-17-62, Rajendra Nagar, Seethammapeta, Visakhapatnam.
Tel: 0891-2747436, 2701258

**Bharathi Hospital:**
#14-24-1, Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 252 6500, 7093772862

**CARE Hospitals:**
Ramnagar Main road, Visakhapatnam – 530002. Tel: 0891 304 1444

**Manipal Hospital Vishakhapatnam:**
#15-2-8 / A, Near Century Club Maharanipeta, Visakhapatnam – 530002.

**OMNI RK Super Specialty Hospital:**
Opp: Lions Club, Waltair Main Road, Ram Nagar, Visakhapatnam – 530002.
Tel: 0891 308 0300

**Padmasri Hospital:**
#49-48-16 / 5, NH- 5, Akkayyapalem, Visakhapatnam – 530016.
Tel: 0891 273 4747, 656 4747

**Seven Hills Hospital:**
Rockdale Layout, Waltair Main Road, Visakhapatnam – 530002.
Tel: 0891 667 7777, 9393110402

**Samudra Hospitals:**
Andhra Bank, KGH Down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-253 3955, 9492533955, 9848133660

**Sraddha Hospital:**
#14-37-45, Near Collector Office Jn., Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-279 7878, 271 6868

**Suraksha Health Park :**
#38-40-42 / 2, 104, Main Road, Marripalem, Visakhapatnam – 530018.
Tel: 0891 664 6666, 669 7777, 9295062622, 9295062636

**Vizag Hospital & Cancer Research Centre:**
MVP Sector- 7, P. No: 1, Visakhapatnam – 530017.
Tel: 0891 255 1811, 255 3212

**Kala Hospitals :**
Beside BVK Degree College Lane, Dwaraka Nagar, Visakhapatnam – 530016.
Tel: 0891 276 4748, 9849123546

**Kanaka Durga Nursing Home:**
#15-6-10A, Near Zillaparishaid, Visakhapatnam -2. Tel: 0891- 5567201, 2569865, 2566932

**Sagara Durga Hospital:**
#15-13-6, Krishna Nagar, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-252 6833

**Dr. Mangamma Hospital :**
#17-1-17, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-272 0077, 0891-272 0088, 8019131694

**Indus Hospitals :**
KGH down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 250 8881, 9848724365, 9948724365

**Mahatma Gandhi Cancer Hospital and Research :**
MVP Colony , Visakhapatnam – 530017.
Tel: 0891 287 8787

**Queens NRI Hospital :**
#50-53-14, Near Gurudwar Rd, Seethammadhara, Visakhapatnam – 530013.
Tel: 0891-282 7777

**Lazarus Hospitals :**
Waltair Main Rd, Opp: Vasan Eye Care, Ram Nagar, Visakhapatnam – 530002
Tel: 0891-2780780, 0891-278 4784

**Icon Krishi Hospitals:**
Near Bharat Heavy Plate & Vessels Ltd. Sheela Nagar, Visakhapatnam – 530012.
Tel: 8885542944, 8885542955, 8885542977

**MGR Hospitals:**
#8-4-32, Doctor's Colony Pedawaltair, Visakhapatnam – 530017.
Tel: 0891 275 5908, 9573247590

**R K Hospital:**
#26-16-7, Gajuwaka, Visakhapatnam – 530026. Tel: 9348423777

**Vivekananda Hospital:**
# 49-9-24 Akkayyapalem, Visakhapatnam – 530016. Tel: 0891 274 8353,
0891-275 0654

**Nikitha Hospital:**
Seethammadhara Junction, Visakhapatnam – 530013. Tel: 0891-250 1501,
271 9797, 271 9696

**Vaishnavi Hospital:**
2nd Lane, Collectorate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 252 6896, 395 4185, 9848191332

**Lata Hospitals :**
Gajuwaka, Visakhapatnam – 530026.
Tel: 0891-251 1351

Subham Prema Hospital:
#9-1-227, Opp: Ramatalkies Cinema Hall Jn., Visakhapatnam – 530003.
Tel: 0891-666 6655

**Pallavi Hospital:**
Maharanipeta, Visakhapatnam. Tel: 0891-2567735, 2567736

# లెజెండ్ రజనీకాంత్ పై వైసీపీ మంత్రులు నీచపు వ్యాఖ్యలు అర్ధరహితం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసీపీ ప్రభుత్వం పై సూపర్ స్టార్ రజినీకాంత్ చిన్న విమర్శ చేయకపోయినా ఆయనపై నోటి దురుసున్న మాజీ మంత్రులు ప్రస్తుత మంత్రులు కొడాలి నాని ఆర్కే రోజా వారు దిగజారుడుతనానికి నిదర్శనమని జగన్ రెడ్డి మెప్పుకోసం ఇతరులపై బురదజల్లే జుగుస్తాకరమైన మాట్లాడ్డం తగదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఇక్కడవిలేకరుల సమావేశంలో దుయ్యబెట్టారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడ కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ తో ఉన్న అనుబంధాన్ని, అనుభవాలను, పంచుకున్న సూపర్ స్టార్ రజినీకాంత్ పై అజ్ఞాన మంత్రులు మాజీ మంత్రులు అసభ్యకర విమర్శలు దాడి అభ్యంతరకరమైనదని, ఏహేమైనదని నాగ జగదీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో ఎంతో గౌరవం ఉన్న రజనీకాంత్ లాంటి లెజెండర్ పర్సనాలిటీ పై కూడా వైసీపీ మంత్రులు చేస్తున్న నీచ వాక్యాలు అందరినీ బాధ కలిగిస్తున్నాయని అన్నారు. వైసిపి పోకడలపైఆయన చిన్న విమర్శ కూడా చేయలేదని ఎవరిని చిన్న మాట అనలేదని వాళ్లు అంశాలపై తనకున్న సినీ నేపథ్యంలో అభిప్రాయాలు పంచుకున్నారని, చంద్రబాబు నాయుడును పొగిడారని,ఇది కూడా ఓర్వలేని తనంతో మాట్లాడటం వారి విజ్ఞతకే విడిచి పెడుతున్నామని, టూరిజం శాఖ మంత్రి రోజా కి నగరి ప్రజలు సొంత పార్టీ నాయకులు ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని ఇదే ఆఖరి పదవని, చివర ఎన్నికలని,ఇది గుర్తించకుండా అహంతో మాట్లాడితే బుద్ధి చెప్పవలసి ఉంటుందని తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొణ తాల రత్నకుమారి తీవ్ర స్వరంతో రోజాపై విరుచుకుపడ్డారు. తనకు కేటాయించిన పర్యాటక శాఖ న్యాయం చేయకుండా దాని హద్దులు తెలుసుకోకుండా, విశాఖ పరిపాలన రాజధాని చేస్తామని ప్రకటనలు తప్ప, ఒక్కరోజు కూడావిశాఖలో అనకాపల్లి జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉన్న పర్యటక ప్రాంతాలు పర్యటించకపోవడం అక్కడ ఇసుమంతైనా అభివృద్ధిపై జిల్లా యంత్రాంగంతో సమీక్షలు చేయకపోవడం నిధులు కేటాయించకపోవడం చేతకాని మంత్రికి రజనీకాంత్ పై విమర్శించే స్థాయి ఉందా అని జిల్లా తెలుగు మహిళ పార్లమెంట్ కార్యదర్శి వేదుల సూర్యప్రభ రోజాపై ఘాటుగా విమర్శలు చేశారు. కొడాలి నాని తన చీకటి రాజ్యంలో క్యాసినోవా నిర్వహించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనాడే హెచ్చరించిందని ఇప్పుడు దేశ సరిహద్దులు దాటి థాయిలాండ్ కేంద్రంగా అక్రమాలకు తెరలేపి ఆ దేశ పోలీసులు 83 మంది భారతీయులను చీకోటి ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్యాంబ్లింగ్ నిర్వహించి 100 కోట్లు నగదు పట్టుకోవడం అనాడు తెలుగుదేశం ఆరోపణ రుజువైందని సిగ్గు ఎగ్గు లేకుండా ఇటువంటి నీచులను వెనకేసుకు రావడం వైసిపి ప్రభుత్వానికి తగదని ముఖ్యమంత్రికి జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పార్టీ నుండి కొడాలి నాని రోజాను సస్పెండ్ చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు.

# సెంట్రల్ జైల్లో త్రాగునీటి బోరుకు కంచర్ల సాయం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖ సెంట్రల్ జైల్లో త్రాగునీటి సమస్య ఉందని ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు కు తెలియజేయడంతో ఆయన ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయంతో మంగళవారం బోరును వేయించారు.

ఈ సందర్భంగా సెంట్రల్ జైలు సూపర్డెంట్ ఎస్. రాహుల్ మాట్లాడుతూ కంచర్ల అచ్యుతరావు మాకు చాలా కాలం నుంచి పరిచయం అని, ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ద్వారా గతంలో కూడా సెంట్రల్ జైల్లో ఖైదీల కు తన సాయాన్ని అందించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ ఎస్పీ వెంకటేశ్వర్లు డిఎస్పి, ఇతర సిబ్బంది ఉపకర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సుధీర్ కుమార్, నాగరాజు, భాస్కర్, ధనరాజ్,రాము, పాల్గొన్నారు.

# నీటి గుంతలో పడి ఆరేళ్ల బాలుడి మృతి!



హైదరాబాద్ లో ప్రస్తుతం భారీ వర్షాలు పడుతున్న సంగతి తెలిసిందే. దీంతో రోడ్లు లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. నాలాలు పొంగిపొర్లుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ఒక బాలిక నాలాలో కొట్టుకుపోయి మృతి చెందిన ఘటన మరిచిపోకముందే మరో విషాదం చోటు చేసుకుంది.

ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి ఆరేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన అందరినీ విషాదంలో ముంచింది. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో ఈ విషాదం చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళితే.. కాకినాడకు చెందిన భీమశంకర్ తన భార్య పిల్లలతో కలిసి జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 లోని ఓ బైక్ షోరూంలో వాచ్మన్ గా పనిచేస్తున్నాడు. షోరూం ప్రాంగణంలోనే యాజమాన్యం ఓ గది ఇవ్వడంతో అతడి కుటుంబం అక్కడే నివాసం ఉంటోంది. ఈ క్రమంలో భీమశంకర్ కుమారుడు వివేకానంద (6) ఎప్పటిలాగే స్నేహితులతో పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఆడుకునేందుకు వెళ్లాడు.

అయితే గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అక్కడి గుంతలో భారీగా నీరు చేరింది. తాము ఆడుకుంటున్న కర్ర ఆ గుంతలో పడిపోవడంతో బాలుడు వివేకానంద ఆ గుంత వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ నీటిలో మునిగిపోయాడు.

దీంతో అతడితో ఆడుకుంటున్న పిల్లలు ఈ విషయాన్ని బాలుడి తల్లిదండ్రులకు తెలియజేశారు. అయితే తల్లిదండ్రులు అక్కడికి చేరుకునేలోపే వివేకానంద నీటిలో మునిగి మృతి చెందాడు.

బాలుడు మృతితో కుటుంబీకులు బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో ఆ ప్రదేశంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ దాలినాయుడు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.


కాగా కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లోని కళాసిగూడలో మౌనిక అనే చిన్నారి నాలాలో పడి మృత్యువాత పడ్డ సంగతి తెలిసిందే. ఆ విషాదాన్ని మరిచిపోకముందే ఇప్పుడు మరో విషాదం చోటు చేసుకోవడంతో సర్వత్రా ఆవేదన మిగిల్చింది.

# మిస్ ఇండియా పోటీలో బెస్ట్ పెరఫార్మర్ నైనిషియా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల ముంబయిలో జరిగిన జూనియర్ మిస్ ఇండియా పోటీలలో శ్రీ సత్యసాయి విద్యా విహార్ రామకృష్ణపురము విద్యార్థిని, బాలవికాస్ చిన్నారి, శ్రీ సత్యసాయి సేవాసమితి పూర్వపు కన్వీనర్ మల్లా శరత్ సుపుత్రిక చి!! నైనిషా బెస్ట్ పెరఫార్మెన్స్ గా ఎంపికయున సందర్భంగా, శ్రీకాకుళం జిల్లాలో జరిగిన శ్రీ సత్యసాయి బాలవికాస్ సంబరాల్లోలి చి!! నైనిషాను రాష్ట్ర అధ్యక్షులు రగ్గుపాత్రుని లక్ష్మణరావుగారు, మరియు జిల్లా అధ్యక్షులు యెన్ని లింగరాజు, స్టేట్ విద్యావిభాగపు ఇంచార్జ్ శంకుతుల మేడమ్, త్రివేణి, మరియు లింగరాజు చేతుల మీదుగా అభినందించడము జరిగింది.

# వృద్ధురాలికి డయాలసిస్ పెన్షన్ అందజేసిన భాస్కర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి పరిధిలో 80వ వార్డులో ఉన్న ఎరుకువానిపాలెంలో మేడిశెట్టి సూర్యకాంతం అనే ఆమెకు డయాలసిస్ పెన్షన్ ను నూతనంగా మంజూరు అయింది. ఈ పెన్షన్ ను ఆమెకు 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లవిల్లి నర్సింగరావు, మంత్రి సూరిబాబు, గొల్లవిల్లి వాసు, విల్లూరి శేఖర్, 26వ సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ మొలినాయుడు, ఏఎన్ఎం నూకాలమ్మ, వాలంటరీ ధనలక్ష్మి, పాల్గొనడం జరిగింది. ఈ పెన్షన్ పొందిన మేడిశెట్టి సూర్యకాంతం కుటుంబ సభ్యులు జగన్మోహన్ రెడ్డికి ఆజన్మాంతం రుణపడి ఉంటామని తెలియజేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి





**భోగాపురం/విజయనగరం:** ముఖ్య మంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన రెడ్డి జిల్లా పర్యటనకు చేస్తున్న ఏర్పాట్లను, టిటిడి చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ఇంచార్జీ వైవీ సుబ్బారెడ్డి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. సిఎం పర్యటనకు చేపట్టిన ఏర్పాట్లను, సుబ్బారెడ్డికి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వివరించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పక్కాగా చేయాలని వైవీ కోరారు. ఈ కార్యక్రమంలో సిఎం పర్యటనల సమన్వయ కర్త తలశిల రఘురామ్, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మామిడి పండు తినేముందు నీటిలో నానబెట్టండి



మామిడిని పండ్లలో రారాజు అని పిలుస్తారు మరియు వేసవి కాలంలో ఈ జ్యుసి మరియు రుచికరమైన పండ్లను తినడం దాని స్వంత ఆనందం. మామిడికాయల సీజన్ అయిపోయిన వెంటనే, ప్రజలు తమదైన రీతిలో తినడానికి ఇష్టపడతారు. కానీ కొన్నాళ్లుగా అమ్మమ్మలు మామిడికాయలు తినడానికి ముందు బకెట్ నీళ్లలో పెట్టడం తరచుగా ఇళ్లలో కనిపిస్తూనే ఉంటుంది.

మామిడి పండ్లను కనీసం 2 గంటల ముందు నీటిలో నానబెట్టడం మంచిది. ఆ తర్వాతే మామిడికాయ తినాలి. దీని వెనుక అనేక శాస్త్రీయ కారణాలు ఉన్నాయి, మీరు తెలుసుకోవలసిన ముఖ్యమైనది.

ఆయుర్వేదం ఏమి చెబుతుంది అన్ని పండ్లు మరియు కూరగాయలు శరీరం యొక్క పనితీరును ప్రభావితం చేసే థర్మోజెనిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. మామిడి పండ్లను నీటిలో నానబెట్టడం వల్ల వాటిలోని హీట్ కోర్ తగ్గుతుంది. నీటిలో నానబెట్టిన పండ్లను తీసుకోవడం వల్ల మలబద్ధకం, చర్మ సమస్యలు, తలనొప్పి మరియు విరేచనాలు వంటి దుష్ప్రభావాలు చాలా వరకు తగ్గుతాయి.

తినడానికి ముందు మామిడికాయలను నానబెట్టడం అవసరం. మామిడికాయలను నీటిలో నానబెట్టే పద్ధతి చాలా పాతది. అలా చేయడం వల్ల అదనపు ఫైటిక్ యాసిడ్ బయటకు వెళ్లడానికి సహాయపడుతుంది, ఇది వినియోగించినప్పుడు శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, పుచ్చకాయ, మామిడి మరియు బొప్పాయి వంటి పండ్లు శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తాయి మరియు అధిక వేడి జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. దీని వల్ల డయేరియా సమస్య, స్కిన్ ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సందర్భంలో, పండ్లను నీటిలో నానబెట్టడం సహజ వేడిని (ప్రభావం) తగ్గిస్తుంది మరియు శరీరానికి సురక్షితంగా ఉంటుంది.

మామిడి పండ్లను నీటిలో నానబెట్టడానికి శాస్త్రీయ కారణం మామిడి తొక్క నుండి మురికి, పురుగుమందులు, పెస్టిసైడ్స్ మరియు అవాంఛిత రసాయనాలను తొలగించడానికి నీటిలో నానబెట్టడం అవసరం. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలకు దారితీయవచ్చు. మామిడి సాధారణంగా శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది, ఇది థర్మోజెనిసిస్‌కు దారితీస్తుంది. అందువల్ల, నీటిలో అరగంట నానబెట్టడం వల్ల దాని థర్మోజెనిక్ లక్షణా లు తగ్గుతాయి. ఇది థర్మోజెనిక్ లక్షణాల వల్ల మొటిమలు, మచ్చలు, మలబద్ధకం, తలనొప్పి మరియు పేగు సమస్యల వంటి ప్రతిచర్యలను నివా రిస్తుంది. మామిడిలోని ఫైటోకెమికల్స్ శక్తివంతమైనవి, నానబెట్టడం వాటి ఏకాగ్రతను తగ్గిస్తుంది మరియు అవి సహజ కొవ్వు బస్టర్లుగా పనిచేస్తాయి.

మామిడికాయలను ఎంతసేపు నానబెట్టాలి? మామిడికాయను 15-30 నిమిషాలు నీటిలో నానబెట్టాలి. మామిడిపండ్లు చాలా వేడిని కలిగి ఉంటాయి మరియు నానబెట్టే ప్రక్రియ వాటిని మరింత ఉష్ణోగ్రత తటస్థంగా చేస్తుంది. నీటిలో నానబెట్టడం మామిడి యొక్క వేడిని బయటకు తీసుకురావడానికి సహాయపడుతుంది. నానబెట్టిన తర్వాత, మామిడి పండ్లను నీటి నుండి తీసివేసి, వాటిని చల్లబరచడానికి మరియు ముక్కలుగా కట్ చేసి వెంటనే ఆనందించండి.

# లివర్‌కు మేలు చేసే సరికొత్త రకం టీ



టీ అనేది మన జీవితంలో విడదీయరాని భాగం. దుష్ప్రభావాలతో సంబంధం లేకుండా మీరు ఏ సీజన్‌లోనైనా టీ తాగగలరా? కేవలం టీ ప్రేమికులు మాత్రమే టీతో తమను తాము అనుబంధించుకోగలరు, కానీ ఇప్పుడు మీరు నిజంగా మీ ఆరోగ్యంపై రాజీ పడాల్సిన అవసరం లేదు.

టీ ప్రియులకు ఇది కచ్చితంగా శుభవార్తే అవుతుంది. మీ కఫాను చాలా ఆరోగ్యవంతం చేసే ఒక మసాలా ఉంది మరియు వేసవి వేడిలో కూడా మీ శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుతుంది.

వేసవిలో ఈ కూల్ టీకి ఎందుకు మారాలి? మీ టీకి ఫెన్నెల్ జోడించడం ద్వారా, మీరు వేసవిలో కూడా టీ యొక్క రుచి మరియు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వేసవిలో వేడి టీ తీసుకోవడం వల్ల ఎటువంటి హాని ఉండదు, కానీ కెఫిన్ మరియు అల్లం మరియు మసాలాలు వంటి ఇతర పదార్థాలు శరీరంలో వేడిని పెంచుతాయి మరియు కడుపు నొప్పి, ఉబ్బరం మరియు అసౌకర్యాన్ని కలిగిస్తాయి. అయితే, మీ టీలో ఒక టీస్పూన్ ఫెన్నెల్‌ను జోడించడం వల్ల ఫెన్నెల్‌లోని ఎంజైమ్‌ల కారణంగా వేడిని తక్షణమే తగ్గిస్తుంది మరియు జీవక్రియను పెంచుతుంది. అన్నింటికంటే మించి, వేడి వేసవిలో ఫెన్నెల్ టీకి మారడం గొప్ప ఆలోచన, ఎందుకంటే సోపులో ప్రోటీన్, విటమిన్లు, మినరల్స్, ఫైబర్స్, పొటాషియం, సోడియం నిండి ఉంటుంది, ఇది చెమట మరియు నీరు ఉన్నప్పటికీ శరీరంలోని పోషకాల సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

కాలేయ పనితీరును పెంచుతుంది ఫెన్నెల్ గింజలలో సెలీనియం పుష్కలంగా ఉంటుంది, ఇది కాలేయం నుండి విషాన్ని తొలగిస్తుంది మరియు శరీరం యొక్క సాధారణ పనితీరును నిర్ధారిస్తుంది. ఈ టీకి మారడం వల్ల కాలేయం డిటాక్స్‌పై అవుతుంది, పనితీరు మెరుగుపడుతుంది మరియు ఫెన్నెల్ గింజల్లోని శీతలీకరణ లక్షణాలు కాలేయాన్ని ఆరోగ్యవంతంగా చేస్తాయి మరియు వేసవిలో జీర్ణవ్యవస్థను సాఫీగా ఉంచుతాయి.

బరువు తగ్గడం ఫెన్నెల్ టీ మీరు సులభంగా బరువు తగ్గడానికి మరియు నడుము చుట్టూ కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఫెన్నెల్‌లో డైటరీ ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియ ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫెన్నెల్ జీర్ణక్రియ ప్రక్రియలో కొవ్వు అణువులను కాల్చడానికి మరియు జీవక్రియ రేటును పెంచడానికి సహాయపడే జీర్ణ ఎంజైమ్‌లను కూడా విడుదల చేస్తుంది, ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

దృష్టిని మెరుగుపరుస్తుంది ఒక సాధారణ కప్పు టీ శరీరంలో విటమిన్ ఎని ప్రేరేపించడం ద్వారా దృష్టిని మెరుగుపరుస్తుంది. అవును, ఫెన్నెల్‌లో విటమిన్ ఎ మరియు ఎంజైమ్‌లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి మరియు రాత్రిపూట ఈ టీ తాగడం కూడా నరాలకు విశ్రాంతినిస్తుంది.

నిద్రను ప్రేరేపిస్తుంది పడుకునే ముందు ఫెన్నెల్ టీ తాగడం వల్ల మెలటోనిన్ స్రవించడంలో సహాయపడుతుంది, ఇది నాడీ వ్యవస్థకు విశ్రాంతినిస్తుంది మరియు నిద్రను ప్రేరేపిస్తుంది. ఆరోగ్యకరమైన నిద్ర జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది మరియు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

శరీరంలో మంటను తగ్గిస్తుంది గోరువెచ్చని కప్పు ఫెన్నెల్ టీ తాగడం వల్ల ఈ టీలోని యాంటీఆక్సిడెంట్ల వల్ల మంట తగ్గుతుంది. అంతే కాకుండా ఈ టీలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పి మరియు వాపులను తగ్గిస్తాయి. ఈ సాధారణ టీ కణాల పునరుత్పత్తికి సహాయపడుతుంది.

రక్తపోటును నిర్వహిస్తుంది ఫెన్నెల్ టీ తాగడం రక్తపోటును నిర్వహించడంలో సహాయపడుతుంది, ఎందుకంటే ఈ చిన్న విత్తనాలలో నైట్రేట్లు, సోడియం మరియు పొటాషియం ఉంటాయి, ఇవి సహజంగా అధిక రక్తపోటును తగ్గించి సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. ఈ టీ తాగడం వల్ల గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడంతోపాటు ఆకస్మిక స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# వేసవిలో తమ చర్మాన్ని కాపాడుకోవడానికి పురుషులు ఈ చిట్కాలు పాటిస్తే చాలు...!



భారతీయ వేసవికాలం ఒక ప్రత్యేకమైన నరకం. ఈ కఠినమైన వాతావరణంలో మన చర్మం ఎక్కువగా ప్రభావితమవుతుంది. మీరు ఏడాది పొడవునా మీ చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి, కానీ వేసవిలో ఎక్కువగా ఉంటుంది. ముడుతలను సృష్టించడం మరియు వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, UV కిరణాలు చర్మానికి విస్తృతమైన నష్టాన్ని కలిగిస్తాయి.

మీరు మీ వేసవి సెలవులను ఆస్వాదించవచ్చు, కానీ మీరు మీ చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి మరియు సూర్యుడి హానికరమైన %ఖఎ% కిరణాల నుండి రక్షించుకోవాలి. ఇది స్త్రీలకే కాదు పురుషులకు కూడా వర్తిస్తుంది. వేసవిలో పురుషులు సమర్థవంతమైన వస్త్రధారణ మరియు చర్మ సంరక్షణను కూడా పరిగణించాలి. పురుషులు తమ చర్మాన్ని రక్షించుకోవడానికి చేయవలసిన ముఖ్యమైన పనులు ఏమిటో ఈ పోస్ట్‌లో చూద్దాం.

చర్మాన్ని శుభ్రంగా ఉంచండి రంధ్రాలను అడ్డుకునే ఏదైనా మురికి లేదా నూనెను తొలగించడానికి మీ ముఖాన్ని ప్రతిరోజూ కడగాలి. వేసవిలో మీ చర్మ నాణ్యతను కాపాడుకోవడానికి డీప్ క్లెన్సింగ్ ముఖ్యం.

సన్‌స్క్రీన్ ఉపయోగించండి మీ చర్మాన్ని ప్రత్యక్ష UV కిరణాల నుండి రక్షించడం అనేది వేసవిలో పురుషులు గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన చర్మ సంరక్షణ చిట్కా. ప్రతి ఉదయం సన్‌స్క్రీన్‌ను (ఇంటి నుండి బయలుదేరే ముందు) వర్తించండి, అవసరమైనంత తరచుగా మళ్లీ వర్తించండి మరియు రాత్రి శుభ్రం చేసుకోండి.

హైడ్రేటెడ్ గా ఉండండి మీ శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడానికి వేడి వాతావరణంలో నీరు త్రాగటం మర్చిపోవద్దు. అదనంగా, పుష్కలంగా నీరు తాగడం వల్ల మీరు రిఫ్రెష్‌గా ఉంటారు మరియు శరీరం నుండి విషాన్ని బయటకు పంపుతారు. వేసవిలో హైడ్రేటెడ్ గా ఉండాలంటే పురుషులు కూడా రోజూ కనీసం ఏడెనిమిది గ్లాసుల నీరు తాగాలి.

తెలివిగా షేవ్ చేయండి వేసవిలో మరియు ప్రతి సీజన్‌లో పురుషులు అనుసరించాల్సిన ముఖ్యమైన చర్మ సంరక్షణ చిట్కా ఇది. షేవింగ్ చేసిన తర్వాత ఎల్లప్పుడూ మాయిశ్చరైజర్ అప్లై చేయండి. అదనంగా, మీ చర్మాన్ని పొడిగా చేయని షేవింగ్ క్రీమ్‌లను ఉపయోగించండి. ఆఫ్టర్ షేవ్ కోల్పోయిన తేమను పునరుద్ధరించడానికి మరియు ఛాయను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే, వేసవిలో షేవింగ్ చేయకపోవడమే మంచిది, ఇది బాధాకరమైన ఇన్గ్రోన్ హెయిర్లకు దారితీస్తుంది.

తేలికపాటి సబ్బును ఉపయోగించండి మీరు తేలికపాటి సబ్బును ఎంచుకోకపోతే, మీరు మీ చర్మం పొడిబారినట్లు కనిపిస్తున్నారు. అధిక సువాసన కలిగిన సబ్బులు చర్మం నుండి నూనెను తీసివేసి, మీ చర్మాన్ని పొడిగా చేస్తాయి.

తేమ విటమిన్ ఇ లేదా కలబంద నూనెతో కూడిన మాయిశ్చరైజర్ పురుషుల చర్మపు రంగుకు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. %ఖ్రా% (సూర్య రక్షణ) ఉన్న మాయిశ్చరైజర్లు మీకు రెట్టింపు రక్షణను అందిస్తాయి. మాయిశ్చరైజర్ వర్తించే ముందు మీ చర్మాన్ని వీలైనంత వరకు తేమ చేయండి.

ఆలివ్ నూనె ఉపయోగించండి వేసవిలో పురుషులు పాటించాల్సిన మరో చర్మ సంరక్షణ చిట్కా ఇది. మీ చర్మం తాజాగా మరియు తేమగా ఉండేలా మసాజ్ చేయడానికి ప్రతిరోజూ ఆలివ్ నూనెను వర్తించండి.

కళ్ల కింద వేసవిలో కళ్ల కింద చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. వేడి కాలంలో ఎండిపోయే మొదటి భాగం ఇది. దాని సహజ కాంతిని నిర్వహించడానికి మిల్క్ క్రీమ్‌ను కంటి కింద భాగంలో రాయండి.

# వేసవిలో మధుమేహ బాధితులు డ్రై అంజీర్ తినాలి



ఈ డ్రైఫ్రూట్ వేడి, పొడి, కొద్దిగా చల్లని వాతావరణ పరిస్థితులలో పెరుగుతుంది. అత్తి పండ్లను ఎండిన, తాజా రూపాల్లో ప్రపంచ వ్యాప్తంగా వినియోగిస్తారు.మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా అత్తి పండ్లను తీసుకోవడం గురించి గందరగోళానికి గురవుతారు. అంజీర్‌పండ్లు రుచిలో తియ్యగా ఉంటాయి.

అంజీర్ అటువంటి డ్రై ఫ్రూట్స్.. దీనిని ఎండిన, తాజాగా తినవచ్చు. అత్తి పండ్లలో ఆరోగ్యానికి అపారమైన ప్రయోజనాలు ఉన్నాయి. ఉదయం అల్పాహారం నుండి సాయంత్రం అల్పాహారం వరకు దీన్ని స్నాక్‌గా తీసుకోవచ్చు. అత్తి పండ్లను అనేక పేర్లతో పిలుస్తారు. ఇది ఈజిప్ట్, టర్కీ, మొరాకో, స్పెయిన్, ఇటలీ, గ్రీస్, కాలిఫోర్నియా, బ్రెజిల్ వంటి దేశాలలో ఉత్పత్తి చేయబడుతుంది. ఈ డ్రైఫ్రూట్ వేడి, పొడి, కొద్దిగా చల్లని వాతావరణ పరిస్థితులలో పెరుగుతుంది. అత్తి పండ్లను ఎండిన, తాజా రూపాల్లో ప్రపంచవ్యాప్తంగా వినియోగిస్తారు.మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా అత్తి పండ్లను తీసుకోవడం గురించి గందరగోళానికి గురవుతారు. అంజీర్‌పండ్లు రుచిలో తియ్యగా ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని తింటే చక్కెర పెరుగుతుందని భయపడతారు.

ఇప్పుడు అత్తి పండ్లను ఎండబెట్టాలా లేదా తాజాగా తీసుకోవాలా అనే ప్రశ్న తలెత్తుతుంది. అత్తి పండ్ల ప్రయోజనాలను వివరించారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు అత్తి పండ్లను తినవచ్చని నిపుణుల నుండి మాకు తెలియజేయండి? ఏ రకమైన అత్తి పండ్లను, పొడి లేదా తాజాది, ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**అత్తి పండ్ల ఆరోగ్య ప్రయోజనాలు ఇవే:**

అత్తి పండ్లను జీర్ణక్రియ మెరుగుపరుస్తుందా..

ఫైబర్ అధికంగా ఉండే అత్తి పండ్లను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది శరీరంలో ప్రీబయోటిక్‌గా పనిచేసి పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రిజిస్టర్డ్ డైటీషియన్ గరిమా గోయల్ ప్రకారం, అత్తి పండ్లలో కరిగే ఫైబర్ ఉంటుంది, దీని కారణంగా ఇది ప్రీబయోటిక్‌గా పనిచేస్తుంది. ఇది మలానికి పీచు పదార్థాన్ని జోడిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల పేగు ఆరోగ్యంగా ఉంటుంది.

అత్తి పండ్ల వినియోగం రక్తంలో చక్కెరను నియంత్రిస్తుందా..

అంజీర్ ఆక్సీకరణ ఒత్తిడి, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అబ్సిసిక్ యాసిడ్, మాలిక్ యాసిడ్, క్లోరోజెనిక్ యాసిడ్ అత్తి పండ్లలో ఉండే ప్రధాన సమ్మేళనాలు, ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

అత్తి పండ్లను తీసుకోవడం వల్ల ఎముకలు బలపడతాయా..

క్యాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా ఉన్న అత్తి పండ్లను తీసుకోవడం వల్ల ఎముకల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది. ఎముకలు తిరిగి పెరగడాన్ని ప్రేరేపిస్తుంది.

**అంజీర్ రక్తపోటును నియంత్రిస్తుందా..**

పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ముఖ్యమైన ఖనిజం. అత్తి పండ్లలో ఉండే పొటాషియం కండరాలు, నరాల పనితీరును ఉత్తేజపరచడంలో సహాయపడుతుంది. ఇది ద్రవాలను సమతుల్యం చేస్తుంది. ఎలక్ట్రోలైట్ సమతుల్యతను నిర్వహిస్తుంది.

**చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుందా..**

అత్తిపండ్లు విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ ఎ, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న పోషకాల నిధి, ఇవి చర్మాన్ని పోషించడంలో.. చర్మ కణాలను పునరుజ్జీవింపజేయడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

# ఆస్తమా-ఇన్‌హేలర్‌లు గురించి ఐదు అపోహలు




భారతదేశంలో, ఉబ్బసం అనేది దీర్ఘకాలిక ఊపిరితిత్తుల సమస్య అయినప్పటికీ, దాదాపు 3 శాతం (30 మిలియన్ల మంది రోగులు) - 15 ఏళ్లు పైబడిన వారిలో 2.4 శాతం మంది మరియు మధ్యస్థంలో 4 శాతం మంది ఇన్‌హేలర్ వాడకం చుట్టూ ఉన్న అనేక అపోహలు ప్రబలంగా ఉన్నాయి. మరియు పిల్లలలో 20 శాతం.

ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, మాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, పల్మోనాలజీ అండ్ స్లీప్ అసోసియేట్ డైరెక్టర్ వికాస్ మిట్టల్, ఉబ్బసం చికిత్సకు ఇన్‌హేలర్‌లు అత్యంత ముఖ్యమైన మార్గం కాబట్టి వాటి గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

వారు క్రింది ఐదు ఇన్‌హేలర్‌ల అపోహలను తొలగించారు:

అపోహ: ఇన్‌హేలర్‌ని రెగ్యులర్‌గా ఉపయోగించడం వల్ల మీరు బానిసలుగా మారవచ్చు.

వాస్తవం: ఆస్తమా అనేది దీర్ఘకాలిక వ్యాధి, దీనిని ఇన్‌హేలర్‌ల రూపంలో సూచించిన చికిత్సతో నియంత్రించవచ్చు. ఆస్తమాకు చికిత్స లేదు మరియు అందువల్ల ఇన్హేలర్లు చాలా మంది ఆస్తమా రోగులకు ప్రాణవాయువుగా పనిచేస్తాయి. ఇన్హేలర్లు రోగులకు స్వల్ప కాలానికి అలాగే ఎక్కువ కాలం పాటు ఉపశమనం ఇస్తాయిబీ ఇది కొన్నిసార్లు అవసరమైనంత తక్కువ వ్యవధిలో మాత్రమే ఇవ్వబడుతుంది మరియు కొన్నిసార్లు మీ పరిస్థితిని ఎదుర్కోవడంలో మీకు సహాయపడటానికి క్రమం తప్పకుండా ఇవ్వబడుతుంది. ఇది రక్తపోటు, మధుమేహం లేదా జీవితాంతం కళ్ళకు అద్దాల అవసరానికి నిరంతరం మందులు వంటిది.

అపోహ: ఇన్హేలర్లు మీకు హాని కలిగించే స్టెరాయిడ్లను కలిగి ఉన్నాయా?

వాస్తవం: చాలా మంది వ్యక్తులు స్టెరాయిడ్‌లను దాని హానికరమైన ప్రభావాలతో ఎదుగుదల మందగించడం మరియు బలహీనమైన ఎముకలు మొదలైన వాటితో అనుబంధిస్తారు. ఇన్‌హేలర్‌లు మైక్రోగ్రామ్ మోతాదులలో స్టెరాయిడ్‌లను కలిగి ఉంటాయి, అంటే నోటి స్టెరాయిడ్స్‌లో మిల్లీగ్రామ్ మోతాదుల కంటే 1,000 రెట్లు తక్కువ.

అదనంగా, ఇన్హేలర్లు నేరుగా వాయుమార్గాలలోకి పంపిణీ చేయబడతాయి మరియు నేరుగా శరీరంలోకి శోషించబడవు, కాబట్టి మాత్రలుగా ఇవ్వబడిన వాటి కంటే కనీసం దుష్ప్రభావాలు ఉంటాయి. ఉబ్బసం ఒక తాపజనక వ్యాధి కాబట్టి, ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో స్టెరాయిడ్‌లు అంతర్భాగంగా ఉంటాయి. దీనికి విరుద్ధంగా, ఆస్తమా తీవ్రతరం కాకుండా నిరోధించడానికి స్టెరాయిడ్లను ఉపయోగించకపోతే, అది పిల్లల ఎదుగుదలను ప్రభావితం చేస్తుంది మరియు దీర్ఘకాలిక సమస్యలను కలిగిస్తుంది.

అపోహ: ఇన్హేలర్ల కంటే నోటి ద్వారా తీసుకునే మందులు మరింత ప్రభావవంతంగా ఉంటాయి.

వాస్తవం: వివిధ అధ్యయనాలు మరియు పరిశోధనలు ఆస్మా అటాక్ సమయంలో నోటి ద్వారా తీసుకునే మందులు తక్కువ ప్రభావవంతంగా ఉంటాయని సూచిస్తున్నాయి, అయితే ఇన్హేలర్లు మందులను నేరుగా శ్వాసనాళాలకు అందజేస్తాయి, తద్వారా తక్షణ ఉపశమనం లభిస్తుంది. ఈ విధంగా, మనకు తక్కువ మోతాదులో మందులు అవసరమవుతాయి మరియు తక్కువ దుష్ప్రభావాలు ఉంటాయి. ఉదాహరణకు, అస్థాలిన్ యొక్క 2 mg టాబ్లెట్ ఇన్హేలర్ యొక్క 20 పఫ్‌లకు సమానం ఎందుకంటే ప్రతి పఫ్‌లో 100 మైక్రోగ్రాములు మాత్రమే ఉంటాయి.

అపోహ: ఉబ్బసం యొక్క తీవ్రమైన కేసులకు మాత్రమే ఇన్హేలర్లను ఉపయోగించాలి.

వాస్తవం: ఇన్‌హేలర్‌లలో ఉపశమనాన్ని అందించడమే కాకుండా దీర్ఘకాలంలో ఆస్తమాను నియంత్రించే మందులు ఉంటాయి. ఉబ్బసం అనేది దీర్ఘకాలికంగా ఉండే కానీ పూర్తిగా నియంత్రించగల వ్యాధి, దీనికి చికిత్స లేదు మరియు చికిత్స చేయకుండా వదిలేస్తే తీవ్రంగా మరియు నియంత్రించలేనిదిగా మారుతుంది. అందువల్ల ఆస్తమాకు ప్రధాన చికిత్స అయిన ఇన్‌హేలర్‌లను క్రమం తప్పకుండా వాడాలి, తద్వారా ఇది తీవ్రమైన ఆస్తమాగా మారదు.

అపోహ: ఆస్తమా నయమవుతుంది

వాస్తవం: ఆస్తమా అనేది ఇన్‌హేలర్ లేదా ఇతర సిఫార్సు చేయబడిన మందులను ఉపయోగించడం ద్వారా పూర్తిగా నయం చేయలేని దీర్ఘకాలిక (దీర్ఘకాలిక) పరిస్థితి. కానీ, దానిని నియంత్రించడం ద్వారా, రోగులు పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చు. ఆస్తమా వల్ల కలిగే లక్షణాలు కాలక్రమేణా తగ్గిపోవచ్చు మరియు అవసరమైన మందులు చివరికి తగ్గవచ్చు లేదా ఆపివేయబడవచ్చు, అయితే ఇది నయమైందని దీని అర్థం కాదు. సుదీర్ఘకాలం పాటు మందులు తీసుకోని తర్వాత ఆస్తమా మంటగా ఉన్న రోగులకు, తదుపరి ఆస్తమా దాడి ప్రాణాంతకం కావచ్చు. అందుకే మీ వైద్యుని సలహా మేరకు మాత్రమే మందులు (ఇన్‌హేలర్లు) తీసుకోవడం కొనసాగించడం లేదా తీసుకోవడం మానేయడం మంచిది.

# పోలవరం ప్రాజెక్టు.. రీయింబర్స్ చేయాల్సిన మొత్తంపై ఏపీ ప్రభుత్వానికి షాక్

**అమరావతి:** పోలవరం ప్రాజెక్టులో రీయింబర్స్ చేయాల్సిన మొత్తంపై రాష్ట్ర ప్రభుత్వానికి షాక్ తగిలింది. సాగునీటి కాంపోనెంట్ కింద చెల్లించాల్సింది రూ.1,249 కోట్లు మాత్రమేనని కేంద్ర జలవనరులశాఖ వెల్లడిచింది. 2014-2023 వరకు రూ.13,463 కోట్లు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయంగా రీయింబర్స్ చేసినట్టు కేంద్రం తెలిపింది. ప్రాజెక్టుపై కేంద్రం చేసిన వ్యయం, రాష్ట్రానికి రావాల్సిన బకాయిలపై సమాచార హక్కు చట్టం ద్వారా ఆర్టీఐ కార్యకర్త రమేశ్ చంద్రవర్మ వివరాలు కోరారు.

2014 ఏప్రిల్ 1 నాటికి మిగిలి ఉన్న సాగునీటి కాంపొనెంట్‌కు మాత్రమే 100శాతం నిధులు రీయింబర్స్ చేస్తామని వెల్లడించినట్టు కేంద్రం స్పష్టం చేసింది. రివైజ్డ్ కాస్ట్ కమిటీ నివేదిక ప్రకారం సాగునీటి కాంపోనెంట్ వ్యయం రూ.20,398.61 కోట్లుగా తేల్చింది. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించక ముందు రాష్ట్రం చేసిన వ్యయం రూ.4730.71 కోట్లు ఉంటే.. కేంద్ర సాయంగా రీయింబర్స్ చేయాల్సిన మిగిలిన మొత్తం రూ.15,667.90 కోట్లని పేర్కొంది. ఇందులో 2023 మార్చి 31 వరకు రీయింబర్స్ చేసిన మొత్తం రూ.14,418.39 కోట్లుగా కేంద్ర జలవనరులశాఖ తేల్చి చెప్పింది. ఇంకా రూ.1,249 కోట్లు మాత్రమే ఇరిగేషన్ కాంపొనెంట్‌గా రీయింబర్స్ చేయాల్సి



ఉందని ఆర్టీఐ సమాధానంలో తెలియజేసింది. మరోవైపు కేంద్రం నుంచి ఇంకా రూ.2,600 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది.


**YELAMANCHILI MUNICIPALITY**
**TENDER NOTICE**

Yelamanchili Municipality Invited following tenders vla 'e'-Procurement Platform for taking up development works under 15th Finance commission.

| | |
|---|---|
| Total No or works | : 07 works (1st to 9th Call) |
| Total Estimates value | : Rs 28.20 Lakhs |
| Total Ecv | : Rs 23.83 Lakhs |
| BID Starting Date & Time | : 02-05-2023 by 10.30 AM |
| BID Ending Date & Time | : 09-05-2023 by 03.00 PM |

For details logon to www.apeprocurement.gov.in Contact Ph. No. 7337224407, 7337224401.

**Sd/-TLPSS krishnaveni**
**COMMISSIONER**
**YELAMANCHILI MUNICIPALITY**


## శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం కు సన్నాహాలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9వ వార్డులో సంజయ్ గాంధీ కాలనీలో కొలువై ఉన్న శ్రీ పోలమాంబ అమ్మవారి 2 వ ఆలయ వార్షికోత్సవం ఈనెల 6 న జరుపుటకు ఆలయ కమిటీ ప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నారు. శనివారం ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు , అభిషేకములు, ప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు.

## పైడితల్లమ్మను దర్శించుకున్న ఎంపీపీ సూరిబాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని గొలగాం గ్రామంలో గ్రామదేవత శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరి మీద ఉండాలని అన్నారు. గొలగం గ్రామ సర్పంచ్ సిగిరెడ్డి నాగ నర్సింగరావు ఎంపీపీ సూరిబాబును సాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు.

## మే 3 రాస్తారోకోలు జయప్రదం చేయండి

### వామపక్ష పార్టీలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రెండేళ్లకు పైబడి ఉద్యమం జరుగుతోంది. అయినా కేంద్ర బిజెపి ప్రభుత్వం తన కుట్రలను ఆపలేదు. ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కితీసుకోలేదు. ఏదో విధంగా ప్లాంటును బలహీనపరిచి తన అనుయాయులైన కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ చర్యలు విశాఖ ప్రజల ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు వీటిని నిలువరించాలి.

వైజాగ్ స్టీల్‌ప్లాంటు పరిరక్షణకు ఈనెల 3న రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించాలని ఎపి రాష్ట్ర కార్మిక, ప్రజా సంఘాల జెఎసి పిలుపు నిచ్చింది. ఈ పిలుపుకు రాష్ట్రంలోని 10 వామపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాయి. విశాఖలో జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరపాలని విశాఖ జెఎసి, వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. విశాఖ ప్రజలు, కార్మికులు పెద్దఎత్తున రాస్తారోకోల్లో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. రేపు ఉదయం 9గం॥ నుండి 11 గం॥ల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్(నూ డెమొక్రసీ), ఎంసిపిఐ, ఎస్‌యుసిఐ తదితర వామపక్ష పార్టీలు పాల్గొంటాయి.

**డిమాండ్స్** : మోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని నిలిపివేయాలి. ప్లాంటును పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలి. విశాఖ ఉక్కుకు స్వంత గనులివ్వాలి. 8500 మంది నిర్వాశితులకు పర్మినెంటు ఉద్యోగాలివ్వాలి. ప్లాంటుకు ముడిసరుకు, వర్కింగ్ కేపిటల్, రైల్వేరేక్స్ ఇవ్వాలి ఈఓఐలో బిడ్స్‌కు సెయిల్, ఎన్ఎండిసి తదితర ప్రభుత్వ రంగ సంస్థలను అనుమతించాలి.

# అదానీకి లాభం చేకూర్చటానికే "ఐలా" ఏర్పాటు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నిబంధానలన్నింటిని బుల్డోజ్ చేసి ఆదానీకి భారీగా లాభాల్ని పోగేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆఘమేఘాల మీద ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ(ఐలా)ను ఏర్పాటు చేసింది. యిది పూర్తిగా చట్ట విరుద్ధం. దీనివల్ల మహా విశాఖ నగరపాలక సంస్థ వివిధ పన్నులు, చార్జీలు, రుసుముల ద్వారా ఆదానీ స్థాపించబోయే సంస్థల నుండి వచ్చే ఆదాయాన్ని భారీగా కోల్పోనున్నది. అడ్డగోలుగా ఆదానీకి రాష్ట్ర ప్రభుత్వం దోచిపెట్టే చర్యలను సిపిఐ(ఎం) పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

విశాఖలోని రుషికొండ దగ్గరలో ఐటి హిల్-4లో రాష్ట్ర ప్రభుత్వం ఆదానీకి డేటా సెంటర్, 200మెగావాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం పేర సుమారు 130 ఎకరాలు కేటాయించింది. దాదాపు 4వేలకోట్ల విలువ గలిగిన భూమిని కేవలం 130కోట్లకే ధారాదత్తం చేసింది. దీనికి రాష్ట్రప్రభుత్వం మే 3వ తేదీన శంకుస్థాపన చేయనున్నారు. అదానీకి అన్ని విధాలుగా మేలు చేయడానికి జివిఎంసికి తీవ్రనష్టం చేస్తున్నారు.

అదానీ సంస్థకు ప్రత్యేకంగా "ఐలా" ఏర్పాటు వల్ల జివిఎంసి భారీగా ఆస్తిపన్ను కోల్పోతుంది. భవనాల నిర్మాణాల ద్వారా వచ్చే బిల్డింగ్‌ప్లాన్ చార్జీలు నష్టపోతుంది. ఖాళీస్థలాల పన్ను, ట్రేడ్‌లైసెన్స్, గ్రంథాలయ సెస్సు, డెవలప్‌మెంట్ చార్జీలు, బెటర్‌మెంట్ మరియు ఇంపాక్ట్ ఫీజులు, అడ్వర్‌టైజ్‌మెంట్ పన్ను, ప్రొఫిషనల్ టాక్స్ తదితర రుసుముల రూపంలో కోట్లాది రూపాయాలు జివిఎంసి నష్టపోతుంది. ఇప్పటికే 130 ఎకరాలకు రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా ఆదానికి భూబదాలయింపు చేయడంతో జివిఎంసికి సుమారు 5కోట్లు నష్టపోయింది.

జివిఎంసి మీద రాష్ట్ర ముఖ్యమంత్రి వత్తిడి తీసుకొచ్చి ఏప్రిల్ 28న జరిగిన కౌన్సిల్ సమావేశంలో "ఐలా" ఏర్పాటుకు ఆమోదం పొందారు. చర్చకు కూడా అవకాశం యివ్వకుండా ఏకపక్షంగా టేబుల్ ఎజెండా పేర ఈ నియంతృత్వ చర్యకు పాల్పడ్డారు.

ఐలా నిబంధనలకు విరుద్ధంగా ఐలాను ఏర్పాటు చేశారు. ఒకవేలా గ్రేడ్-3 ఐలా ఏర్పాటు చేయాలన్నా 500 ఎకరాల్లో 500 పారిశ్రామిక యూనిట్లు నిర్మాణం అయి ఉండాలి. యిప్పుడు కేవలం 276 ఎకరాల్లో ఐటీ హిల్-4 మీద "ఐలా" ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి వరకు అదానికి మాత్రమే భూమి కేటాయించారు.

"ఐలా" ఏర్పాటు కేవలం ఆదానీ డిమాండ్ మేరకే రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఐటిహిల్-1,2,3లలో ఉన్న పరిశ్రమలకు అవసరం రాని ఐలా ఇప్పుడే కేవలం ఐటీ హిల్-4కే ఏం అవసరం వచ్చిందో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి. అలాగే పెందుర్తిలో ఉన్న ఆటోనగర్, కంచరపాలెంలో ఉన్న ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లకు ఏర్పాటు చేయని "ఐలా" సంస్థలు అదానీ కంపెనీకే ఎందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈపేర మొత్తం హిల్-4ను పూర్తిగా ఆదానీకి ధారదత్తం చేయడానికేనని తెలుస్తున్నది.

ఐలా ఏర్పాటు అనేది వందల చిన్న పరిశ్రమలు నిర్మాణం అయి ఉన్నప్పుడు ఏర్పాటు చేసే సంస్థ. అది కూడా పరిశ్రమలు నిర్మాణం అయి ఉన్నప్పుడు ఏర్పాటు చేసే సంస్థ. అదికూడా పరిశ్రమలకే వర్తించేది. దేశంలో ఇప్పటి వరకు నేడు ఆదానీ కొరకు ఏర్పాటు చేసిన "ఐలా" వంటి సంస్థలు ఎక్కడ లేవు.

అదానీకి కేటాయించిన భూమిగాని లేదా మొత్తం ఐటీహిల్-4లో ఐలా పరిధికి కేటాయించిన 276 ఎకరాల భూమి మొత్తం అదానీ కోసం మాస్టర్ ప్లాన్-2041లో మిక్స్‌డ్ యూజ్డ్‌జోన్-2గా మార్చేశారు. అంటే ఈభూమిలో స్టార్ హోటల్స్, రెస్టారెంట్లు, మెట్రో షాపింగ్‌మాల్స్, ఐమాక్స్ థియేటర్లు, కమర్షియల్ బిల్డింగ్‌లు, సంపన్నుల నివాసాలకు ఎత్తైన నివాస భవనాలు తదితరమైనవన్నీ నిర్మించుకునే అవకాశం కల్పించారు. దీనివెనుక రాష్ట్ర ప్రభుత్వం కుట్ర, అవినీతికర చర్యలు ఉన్నాయని స్పష్టమవుతున్నాయి.

# భారతదేశ ఘన చరిత్ర, సంస్కృతీ, వారసత్వాలు 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్'గర్వకారణాలు: గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ:** గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, భారతదేశం తన గొప్ప చరిత్ర, సంస్కృతి వారసత్వం 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' గర్వ కారణాలని అన్నారు. ఇది 'ఒకే దేశం - ఒకే ప్రజ ' అనే భావన ద్వారా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రజల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించే లక్ష్యంగా ఉంది అన్నారు.



విజయవాడలోని రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమం కింద నిర్వహించిన గుజరాత్, మహారాష్ట్రల 63వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గవర్నర్ పాల్గొని మాట్లాడుతూ గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలు రెండు అద్భుతమైన సాంస్కృతిక వారసత్వానికి, చరిత్ర, రుచికరమైన వంటకాలకూ ప్రసిద్ధి అన్నారు.

భాష, సంప్రదాయాలు, సంగీతం, పర్యాటకం, వంటకాలు క్రీడలలో అత్యుత్తమ అభ్యాసాలను పంచుకోవడం ద్వారా సుస్థిర నిర్మాణాత్మక సాంస్కృతిక అనుసంధానాన్ని ప్రోత్సహించడమే ఇలాంటి సందర్భాలను జరుపుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

విజయవాడ గుజరాతీ సమాజ్ ఆధ్వర్యంలో విజయవాడలోని స్థానిక గుజరాతీ విద్యాలయ ఇంగ్లీషు మీడియం పాఠశాల సమాజానికి చేస్తున్న కృషికి ఉత్తమ ఉదాహరణ అని గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ అన్నారు. ఇటీవల మహారాష్ట్ర సమాజం ఏర్పాటు చేసిన ఇదే విధమైన సంఘం, స్థానిక భాషా, సాంస్కృతిక, సాంప్రదాయ విలువలను తెలుసుకునేందుకు, సాదరంగా స్వీకరించడానికి మరొక సానుకూల దశ.

రెండు రాష్ట్రాల ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర అధికారిక రాష్ట్ర పాటల ఆలాపనతో ప్రారంభమైంది, తర్వాత భరతనాట్య నృత్య ప్రదర్శన, గుజరాత్ మహారాష్ట్ర అసోసియేషన్‌ల సభ్యులచే గర్బా నృత్య ప్రదర్శనలు జరిగాయి.

గుజరాత్, మహారాష్ట్ర సంఘాల సభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను తమ సొంత ఇల్లుగా భావిస్తున్నామని అంటూ, తొలిసారిగా రాజ్‌భవన్‌లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించినందుకు గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం గుజరాత్, మహారాష్ట్ర సంఘాల సభ్యులు ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజ్‌భవన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మే 3న విశాఖ పర్యటన సందర్భంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు తలమానికంగా వున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా ప్రైవేటీకరించి తీరుతామని కేంద్ర బిజెపి ప్రభుత్వం తెగేసి చెబుతున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయం. 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును రక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై వుంది. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులు నేటికీ 809 రోజులుగా ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తే సహించేదిలేదని దీక్షలు చేస్తున్నారు. అధికార పార్టీ మంత్రులు, నాయకులైన గుడివాడ అమర్‌నాథ్, వైవి సుబ్బారెడ్డిలు కూడా వీరికి మద్దతు తెలియజేశారు. రాష్ట్ర అసెంబ్లీలో కూడా తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని చేతులు దులుపుకొని వదిలివేయడం అంటే రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజలకు అన్యాయం చేయడమే అవుతుంది. మధురవాడ హిల్ నెం 4పై అదానీ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేస్తే వేల ఉద్యోగాలు వస్తాయన్న మాట అటుంచితే ఇప్పటికే ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సుమారు లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకపోవడంపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు ఇవ్వకుండా, ప్రత్యేక హెూదా, విభజన హామీలను అమలు చేయకుండా ద్రోహం చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై అఖిలపక్షాలను కలుపుకొని పోరాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ముందు మోకరిల్లడం సరైనదికాదు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తక్షణమే అఖిలపక్ష పార్టీలను, సంఘాలను కలుపుకొని దేశ ప్రధానితో సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. విశాఖ పర్యటనలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అందర్ని కలుపుకొని ఉద్యమిస్తామని తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## పీఐబీ జేడీగా రత్నాకర్



**విజయవాడ, (పీఐబీ):** ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ 2002 బ్యాచ్‌కు చెందిన అధికారి, పి. రత్నాకర్, పదోన్నతిపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం, C.G.O. కాంప్లెక్స్, ఆటోనగర్, విజయవాడ నందు సంయుక్త సంచాలకులు గా ఈరోజు బాధ్యతలు స్వీకరించారు.

రత్నాకర్ రెండు దశాబ్దాల కాలంలో సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖలో వివిధ విభాగాల్లో అధికారిగా పనిచేశారు. పత్రికా సమాచార కార్యాలయం, హైదరాబాద్ లో అసిస్టెంట్ డైరెక్టర్, అలాగే డిప్యూటీ డైరెక్టర్ గా పనిచేసారు. దూరదర్శన్ న్యూస్, విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం అధిపతిగా సేవలందిస్తూ... పదోన్నతి బదిలీ పై విజయవాడలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.



# విశాఖ జర్నలిస్టులకు అరుదైన గౌరవం

**విజయవాడ:** తెలుగు జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో గుంటూరులో మంగళవారం ఉదయం జరిగిన ఉగాది అవార్డుల ప్రధానోత్సవంలో విశాఖ నగరానికి చెందిన జర్నలిస్టులకు మాజీ ఉప రాష్ట్రపతి ముక్కవరపు వెంకయ్య నాయుడు అవార్డులను అందజేశారు. తెలుగు జర్నలిస్టుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో విశాఖకు చెందిన గోపి కిషోర్ (సాక్షి ) ధవలేశ్వరపు రవికుమార్ (లక్ష్యం ) అనిల్ కేత (జనగళం ) శారదాలు ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, సీబీఐ మాజీ జేడీ వి వి లక్ష్మి నారాయణ చేతుల మీదుగా అవార్డు లను అందుకున్నారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ వెంకయ్య నాయుడు చేతులమీదుగా అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్, సంఘం రాష్ట్ర ప్రతినిధులు మాలెంపాటి శ్రీనివాసు, పల్లెవాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్



**విజయవాడ, (పీఐబీ):** విజయవాడలోని రాజ్ భవన్ లో "మన్ కీ బాత్" వందో కార్యక్రమంలో ప్రసంగించిన గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ పద్మ అవార్డు గ్రహీతలు, పలువురు రాష్ట్ర ప్రముఖులు, వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన ఆహుతుల సమక్షంలో తన మునుపటి 'మన్ కీ బాత్' కార్యక్రమాల్లో పాల్గొన్నవారిని తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించిన గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ.

దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల రాజ్‌భవన్‌లలో 'మన్ కీ బాత్' చారిత్రాత్మక 100వ ఎపిసోడ్ ప్రసారం సందర్భంగా ఈ ఆదివారం ప్రత్యేక ప్రదర్శన కోసం విస్తృత ఏర్పాట్లు చేశారు.

ఆంధ్రప్రదేశ్ గౌరవ గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ విజయవాడ లోని రాజ్ భవన్‌లో కార్యక్రమానికి అధ్యక్షత వహించారు, పద్మ అవార్డు గ్రహీతలు, సంస్కృతి, వారసత్వ పరిరక్షకులతో పాటు పలు ఆవిష్కరణలను చేసిన, మన్ కీ బాత్ మునుపటి ఎపిసోడ్‌లలో పాల్గొన్న వారి గురించి స్ఫూర్తిదాయకమైన కథనాలను ప్రధాని ఆహుతుల సమక్షంలో ప్రత్యేకంగా పంచుకున్నారు.

ఆల్ ఇండియా రేడియో ద్వారా, గౌరవనీయులైన ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం సామాజిక-ఆర్థిక, సాంస్కృతికంగా విభిన్నమైన జనాభాను చేరుకోవడమే కాకుండా, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక విషయాలపై సమాజానికి స్ఫూర్తిని, శక్తినీ అందించారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ సంక్షోభం, వ్యర్థాల నిర్వహణ, ఇంధన సంక్షోభం వంటి సవాలు సమస్యలను పరిష్కరించడానికి అనుకూల వేదికైంది .

గవర్నర్ మాట్లాడుతూ, గౌరవనీయులైన ప్రధాన మంత్రి తన 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా ప్రజలతో విజయవంతంగా విశ్వాస ఆధారిత సంబంధాన్ని ఏర్పరచుకోగలిగారనీ, ఆయన వారితో నేరుగా సంభాషిస్తున్నట్లు, సలహాలు ఇస్తున్నట్లు లేదా స్ఫూర్తి దాయక అనుభూతిని పొందారని అన్నారు. ఈ కార్యక్రామాన్ని ఆదర్శప్రాయమైన చర్య గా వారు అభివర్ణించారు.

'మన్ కీ బాత్' కార్యక్రమ సంచికలు, భాగాలు, నిజ జీవిత కథలు, అనుభవాల ద్వారా నిజమైన భారతదేశాన్ని ప్రతిబింబించే సందర్భాలని గవర్నర్ అన్నారు. 'మన్ కీ బాత్' ప్రతి భాగం విస్తృత ప్రజాదరణ తో పాటు, కార్యక్రమం ప్రసారమైన ప్రతిసారీ వేల స్పందనలను అందుకుంటుందని వివరించారు.

11 విదేశీ భాషలతో సహా 52 భాషలు, మాండలికాలలో మన్ కీ బాత్ అనువాదం, ప్రసారాన్ని చేపట్టి, దేశంలోని మారుమూల ప్రాంతాలకు అందించడంతోపాటు భారతీయ ప్రవాసులకు కూడా ఏకకాలంలో ప్రసారం చేయడం కోసం ప్రసార భారతి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. దూరదర్శన్ ప్రసార వ్యవస్థలోని 34 ఛానెల్‌లు, వందకి పైగా ప్రైవేట్ శాటిలైట్ టీవీ ఛానెల్‌లు ఈ వినూత్న కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రసారం చేసేందుకు ముందుకు వచ్చాయి.

గత ఎనిమిదేళ్లలో 99 ఎపిసోడ్‌ల విజయవంతమైన పరంపరలో, మన్ కీ బాత్ కార్యక్రమం ముఖ్యమైన సమస్యలపై అవగాహన కల్పించడమే కాకుండా సామాజిక, జాతీయ కారణాలపై సరైన దిశల్లో చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ప్రేరేపించడానికి ప్రయత్నించిందని గవర్నర్ పేర్కొన్నారు. స్వచ్ఛ్ భారత్ అభియాన్, బేటీ బచావో - బేటీ పఢావో, కోవిడ్-19 టీకా, హర్ ఘర్ తిరంగ ప్రజల నుండి అద్భుతమైన స్పందనను పొందిన మన్ కీ బాత్ ఎపిసోడ్‌లకు కొన్ని ఉత్తమ ఉదాహరణలు.

గవర్నర్ మాట్లాడుతూ, "ఈ ప్రత్యేక సందర్భంగా 'మన్ కీ బాత్' 100వ ఎపిసోడ్ మైలురాయిని పురస్కరించుకుని, గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ విశిష్ట పౌరులతో పాటు, రాష్ట్రానికి చెందిన ఇతర ప్రముఖులతో పాటు ఆయన 'మన్ కీ బాత్' మునుపటి సంచికలలో పాల్గొన్న వారినీ పలుకరించారు. సమాజానికి వారు చేసిన విశిష్ట సహకారం గుర్తింపు పొందినందున అందరినీ కలుసుకోవడం, ప్రత్యేక సందర్భంలో వారితో సంభాషించడం గౌరవంగా, ప్రత్యేకతగా భావిస్తున్నానని అన్నారు. అత్యున్నత స్థాయిలో, ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్నో అవార్డులను తెచ్చిపెట్టింది.

అంతకుముందు, విశాఖపట్నానికి చెందిన శ్రీ. సి.వి. రాజు, తన గ్రామంలో బాగా ప్రాచుర్యం పొందిన ఏటి-కొప్పాక బొమ్మలఘనతను వ్యాప్తి చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. చెక్కతో చేసిన ఈ బొమ్మల ప్రత్యేకత ఏమిటంటే, వాటికి ఎక్కడా కోణాలు, మూలలు ఉండవని అన్నారు. ఈ బొమ్మలు అన్ని వైపుల నుండి గుండ్రంగా ఉన్నాయి కాబట్టి పిల్లలకు గాయాలు అయ్యే అవకాశం లేదు. %జ. ఎ%. రాజు ఇప్పుడు తన గ్రామంలోని కళాకారులతో కలిసి ఏటికొప్పాక బొమ్మల కోసం ఒక విధమైన కొత్త ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఆటోమొబైల్ మెటల్ స్క్రాప్‌తో శిల్పాలను రూపొందించడం ద్వారా చాలా ఆసక్తికరమైన పనులు చేస్తున్న విజయవాడకు చెందిన ప్రొఫెసర్ శ్రీనివాస్ పడకండ్ర తన పనికి గౌరవప్రదమైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి గుర్తింపు లభించినందుకు చాలా సంతోషించారు. ఆయన రూపొందించిన భారీ శిల్పాలను పబ్లిక్ పార్కుల్లో ఏర్పాటు చేసి ప్రజలు ఎంతో ఉత్సాహంతో వీక్షిస్తున్నారు. ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్ వేస్ట్ రీసైక్లింగ్‌తో ఇది వినూత్న ప్రయోగం అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని తన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించడంతో తన పనికి విస్తృత గుర్తింపు వచ్చిందని, తెలంగాణ, కేరళ సహా ఇతర రాష్ట్రాల నుంచి తనకు ఈ సందర్భంగా సంప్రదింపులు, స్పందన వస్తున్నాయని చెప్పారు.

నా ప్రియమైన దేశప్రజలారా అని సంభోదిస్తూ , మనస్ఫూర్తిగా ఎదగడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే మంత్రం మన విలువలు, మన సంస్కారం శ్రీ రాంభూపాల్ రెడ్డి గారి వల్లే మన దేశంలో ఎనలేనంత మంది ఈ మంత్రాన్ని తమ జీవిత లక్ష్యంగా చేసుకుంటున్నారని అన్నారు.

మన్ కీ బాత్ మునుపటి ఎపిసోడ్‌లలో ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురంకు చెందిన శ్రీ రామ్ భూపాల్ రెడ్డి గురించి ప్రధాని ఇంతకుముందు భాగాలలో ప్రస్తావించారు, తన పదవీ విరమణ తర్వాత సంపాదన మొత్తాన్ని పేద కుమార్తెల చదువు కోసం విరాళంగా ఇవ్వడం ప్రధానిని ఆశ్చర్యపరిచింది. ఆయన 'సుకన్య సమృద్ధి యోజన' కింద తన పొరుగున ఉన్న దాదాపు 100 మంది అమ్మాయిలకు ఖాతాలు తెరిచారు, దానిలో 25 లక్షలకు పైగా వారికి చేయ్యు ఇవ్వడం కోసం డిపాజిట్ చేశారు.

చిరుధాన్యాల కోసం మంచి జీతం వచ్చే ఉద్యోగాన్ని వదిలిపెట్టిన ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లాకు చెందిన శ్రీ కేవీ రామ సుబ్బారెడ్డిని మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ ప్రస్తావించారు. 'మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా ప్రసిద్ధి చెందిన శ్రీ సుబ్బారెడ్డి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, మిల్లెట్ యొక్క ప్రయోజనాలను ప్రజలకు వివరించి, తక్కువ నీరు మరియు క్రిమిసంహారక మందులతో సులభంగా అందుబాటులో పొందవచ్చని అన్నారు. 2023 సంవత్సరాన్ని మిల్లెట్స్ సంవత్సరంగా ఐక్య రాజ్య సమితి గుర్తించింది.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాఫ్ట్ వేర్ ప్రొఫెషనల్ శ్రీ సాయి ప్రణీత్, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో రైతులకు సహాయం చేయడం ద్వారా వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం ద్వారా రైతులకు ఆయన చేసిన అద్భుతమైన సేవల కోసం ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్‌లో ప్రస్తావనార్హమైన చోటు సంపాదించారు. కొన్నాళ్లుగా వారికి వాతావరణ శాస్త్రంపై ఆసక్తి ఉండేది. కాబట్టి, అతను తన ఆసక్తిని, ప్రతిభను రైతుల సంక్షేమం కోసం ఉపయోగించాలని నిర్ణయించుకున్నారు , అవసరమైన సమాచారాన్ని స్థానిక భాషలో వివిధ మాధ్యమాల ద్వారా అందించారు. తన కృషిలో భాగంగా వాతావరణ నవీకరణలతో పాటు, ఆయన వివిధ వాతావరణ పరిస్థితులలో అనుసరించాల్సిన సూచనలను అందజేస్తారు. ముఖ్యంగా వరదల నుండి ఎలా సురక్షితంగా ఉండాలి లేదా తుఫాను లేదా పిడుగులను ఎలా నివారించాలి వాటి మీద అవగాహన కలిగిస్తున్నారు.

ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రసంగిస్తూ గవర్నర్, 'మన్ కీ బాత్' కార్యక్రమం దాని అంశం, రూపకల్పన, పరస్పర ప్రభావం, ప్రజలతోనూ మొత్తం సమాజంతోనూ సమాచార వినిమయం చేసే వినూత్న మార్గంలో ఈ కార్యక్రమం చాల ప్రత్యేకమైనదని అన్నారు.

# అర్హతలన్నీ ఉన్నపుడు ప్రమోషన్ ఇవ్వాల్సిందే!

## తెలంగాణ హైకోర్టు తీర్పు

ప్రమోషన్ పొందడానికి తగిన అర్హతలన్నీ కలిగిన వ్యక్తిని, ప్రమోషన్‌కు పరిగణనలోకి తీసుకోకపోవడం సరికాదని తెలంగాణా హైకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయమై హైకోర్టు సింగిల్ జడ్జి గతంలో ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని డివిజన్ బెంచి సమర్థించింది. %ఔతీఊ ాజూజూమ్ఘశ్రీ చీశీ 423 శీట 2021,ఖఅఱశీఅ శీట ×అఽఱఖ, తీవజూ ఎఎ ావఎతీమ్ఘతీఎ, ఱవటవఅఎవ ౧ాతీశీఽబఎఱశీఅ, వీఱఅఱర్‌తీఎ శీట ఱవటవఅఎవ, చీవష ఱవశ్రీష్ట్రఱ ఖఅఽ శీష్ట్రవతీం జవతీంవం. దీతీఅష్ట్రఖఽఱవతీ ఎఱఽతీఖఎ ాష్ట్రశీశీయిఖ% కేసులో డివిజన్ బెంచ్ ఇటీవల ఈ మేరకు తీర్పు చెప్పింది. ప్రమోషన్‌కు అర్హతలున్నా పరిగణనలోకి తీసుకొనకపోవడం అంటే, ఆ వ్యక్తి ప్రాథమిక హక్కును ఉల్లంఘించడమేనంటూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం గతంలో ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ ఈ సందర్భంగా ప్రస్తావించింది.


**కేసు వివరాలు:**

డైరక్టరేట్ జనరల్ ఆఫ్ క్వాలిటీ అష్యూరెన్స్‌లో మేజర్ జనరల్ పోస్టుకు తగిన అర్హతలున్నా తన పేరును పరిగణనలోకి తీసుకొనకపోవడాన్ని సవాలు చేస్తూ బ్రిగేడియర్ విక్రమ్ అహూజా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు వెలువరించారు. సరైన కారణమేదీ లేకుండానే ప్రమోషన్ కోసం పిటిషనర్ అభ్యర్థిత్వాన్ని డైరక్టరేట్ జనరల్ ఆఫ్ క్వాలిటీ అష్యూరెన్స్ పరిశీలించకపోవడం సరికాదని సింగిల్ జడ్జి తన తీర్పులో పేర్కొన్నారు. ప్రమోషన్ అంశాన్ని పరిశీలించేందుకు క్వాలిటీ అష్యూరెన్స్ సెలక్షన్ బోర్డు 2018 మేనెల 1వ తేదీన సమావేశమయ్యే నాటికి పిటిషనర్‌పై ఎలాంటి క్రమశిక్షణా చర్యలు పెండింగ్ లో లేవని, ఆయనకు ఎలాంటి చార్జిషీటూ జారీకాలేదని అందువల్ల ప్రమోషన్ కోసం పిటిషనర్ పేరును పరిశీలనలోకి తీసుకోకపోవడం ఏకపక్షమే అవుతుందని తీర్పు చెప్పారు. మేజర్ జనరల్ పదవికి బ్రిగేడియర్ విక్రమ్ ఆహూజా దరఖాస్తును పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. అయితే, సింగిల్ జడ్జి తీర్పుపై ప్రభుత్వం హైకోర్టు డివిజన్ బెంచికి అప్పీలు చేసింది.

ఈ కేసులో ఉభయ పక్షాల వాదనలను విన్న హైకోర్టు డివిజన్ బెంచి, సింగిల్ జడ్జి తీర్పును సమర్థిస్తూ తీర్పు వెలువరించింది. ఉద్యోగంలో ప్రమోషన్ పొందడానికి అభ్యర్థికి అన్ని అర్హతలూ ఉన్నప్పటికీ, ప్రమోషన్‌కు పరిగణనలోకి తీసుకొనకపోవడం అంటే, ఆ వ్యక్తికిగల ప్రాథమిక హక్కును ఉల్లంఘించడమే అవుతుందంటూ అజిత్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ (1999) 7 %ాజజ% 207 కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగధర్మాసనం స్పష్టం చేసిన విషయాన్ని హైకోర్టు ప్రస్తావించింది. అన్ని అర్హతలూ ఉన్నప్పుడు ప్రమోషన్ పొందడం రాజ్యాంగంలోని ఆర్టికల్16 కింద అభ్యర్థి ప్రాథమిక హక్కు అవుతుందని కూడా సుప్రీంకోర్టు గతంలోనే తేల్చిచెప్పిన విషయాన్ని హైకోర్టు ప్రస్తావించింది.

గతంలో అజయ్ కుమార్ శుక్లా వర్సెస్ అరవింద్ రాయ్ (2022) 6 SCC 105 కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ,.. అన్ని అర్హతలూ ఉన్నపుడు ప్రమోషన్‌కు తమపేరును పరిశీలనకు తీసుకోవాలని ఎవరైనా కోరుకోవడం ఆ వ్యక్తి ప్రాథమిక హక్కు కిందికే వస్తుందన్న సూత్రాన్ని పునరుద్ఘాటించినట్టు హైకోర్టు గుర్తు చేసింది. యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ హేమరాజ్ సింగ్ చౌహాన్ (2010) 4 SCC 290 కేసులోనూ సుప్రీంకోర్టు ఇదే విషయాన్ని నిర్ధారించిందని హైకోర్టు తెలిపింది. ఎలాంటి అనుమానాలకు తావియ్యని రీతిలో ప్రభుత్వ చర్య ఉండాలని, ఇదే ముఖ్యమైన అంశమని సుప్రీంకోర్టు స్పష్టం చేసినట్టు హైకోర్టు పేర్కొంది. ప్రమోషన్ అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిరాకరించారనే అభిప్రాయానికి ప్రతివాది ఉద్యోగి రావడానికి ఈ కేసులో అవకాశం కలుగుతున్నదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ మేరకు ఉద్యోగికి అనుకూలంగా తీర్పు చెబుతూ సింగిల్ జడ్జి తీర్పును హైకోర్టు సమర్థించింది.


గౌరవ ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన భోగాపురం విమానాశ్రయ
శంకుస్థాపనకు విచ్చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్మోహనరెడ్డి గారికి సుస్వాగతం.

విజయనగరం జిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తూ ఈనాటి ఈ ఘన విజయానికి
కారకులైన రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులలో మా అభిమాని, మా మార్గదర్శి,
విజయనగరం జిల్లా ప్రజల ఆశా జ్యోతి, లక్షలాది ప్రజల అపూర్వ నాయకులు
శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామిగారు, గౌరవ శాసన మండలి సభ్యులు మరియు
ఉపసభాపతి గారికి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందినలు.



కోలగట్ల అభిమానుల సంఘం ప్రతినిధి.
వై.వి.నర్శింగరావు. విజయనగరం.


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell: 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488